VISAL AANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రికి 12 పైసలు, ఆదివారం సంచికి 15 పైసలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44-00	రు. 58-00
6 నెలలకు	22-00	29-00
3 నెలలకు	11-25	14-50
నెలకు	3-75	5-00

వంపుటి 19 సంచిక 217] విజయవాడ 28—10—1969 మంగళవారం [6 పేజీలు 12 పై.



రాష్ట్రవ్యాపిత బంజరు పోరాటంలో నూతనఘట్టం

పలు కేంద్రాల్లో సామూహిక పికెటింగ్ : సత్యాగ్రహం

విజయవాడ, గుంటూరు, నెల్లూరు, వరంగల్ కేంద్రాల్లో అరెస్టులు: లాఠీఛార్జీలు

మంగళగిరిలో 600 మంది పికెటింగ్

విజయవాడ, అక్టోబరు 27

రాష్ట్రంలోని పలు కేంద్రాల్లో బంజరు సాగుదార్లు సామూహిక సత్యాగ్రహం, పికెటింగులు ప్రారంభించడంతో బంజరు పోరాటంలో నూతనఘట్టం నేడు ప్రారంభమయింది.

మహబూబాబాద్‌లో వెయ్యి మందిని విజయవాడలో 100 మందిని, గుంటూరులో 53 మందిని, వరంగల్‌లో 30 మందిని పోలీసులు అరెస్టు చేశారు. నెల్లూరు కలెక్టర్ కార్యాలయం ముందు పికెటింగ్ జరిపిన వారిపై పోలీసులు తీవ్రంగా లాఠీఛార్జి చేసిన పరిణామంగా కొందరికి గాయాలు తగిలాయి. మంగళగిరిలో దాదాపు 600 మంది సాగుదార్లు డిప్యూటీ తహశీల్దారు కార్యాలయం ముందు పికెటింగ్ జరిపారు.

విజయవాడలో 100 మంది అరెస్టు: తిరిగి విడుదల

విజయవాడలో ఎన్నో సంవత్సరాలుగా పోరాటంలోకు స్థలాలలో ఇప్పుడేసుకొని నివసిస్తున్న పేద ప్రజానీకానికి పట్టాలు వెంటనే ఇవ్వాలనీ, పేదలకు కనీసవసతులను కల్పించాలనీ డిమాండ్ చేస్తూ పట్టణ కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన నేడు తాలూకా కార్యాలయం ముందు 100 మందితో సత్యాగ్రహం ప్రారంభమైంది. సత్యాగ్రహం అని పోలీసులు వీన్‌లలో ఎక్కించి తీసుకవెళ్ళి సాయంత్రం తిరిగి విడుదల చేశారు.

రాష్ట్రమంతటా జరుగుతున్న బంజర పోరాటాన్ని బలపరుస్తూ పట్టణాలలోని బంజర్లను పేదలకు ఇండ్ల స్థలాలుగా మంజూరు చేయాలని, ప్రస్తుతం నివసిస్తున్నవారికి పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తూ నేటినుండి అయిదురోజులపాటు సత్యాగ్రహం తాలూకా కార్యాలయంముందు సత్యాగ్రహం చేస్తాయి.

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యవర్గం ఆదేశంపై జరుగుతున్న ఈ సత్యాగ్రహం మొదటి దశం ఉత్తేజింపు పట్టణ సమితి కార్యాలయం నుండి అమరజీవితాకాలతో, నినాదాలతో బయల్దేరింది.

విజయవాడలో పేద ప్రజానీకం ఎక్కువగా నివసిస్తున్న భాస్కరరావుపేటకు చెందిన కార్మికులు, కమ్యూనిస్టు కార్యకర్తలు నేటి దళంలో పాల్గొన్నారు. సత్యాగ్రహులు జట్టుజట్టుగా తాలూకా కార్యాలయంలోనికి ప్రవేశించి భాస్కరరావుపేట పేద ప్రజలకు ఇళ్ళ స్థలాలకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండు చేస్తూ మెమోరాండం సమర్పించారు.

పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చలసాని వెంకటరత్నం, పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఆంజనేయులు, భాస్కరరావుపేట కమ్యూనిస్టు నాయకులు శ్రీ రామకృష్ణ ప్రభృతులు ఉత్తేజింపు ముందు నడిచారు.

"భాస్కరరావుపేట ప్రజలకు ఇళ్ళ స్థలాలకు పట్టాలివ్వాలి" "పేదలకు పట్టాలు వంచాలి." "బంజరు సత్యాగ్రహం వర్ధిల్లాలి" "పేద ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలి" అని దిక్కులు పిక్కటిల్లేలట్లు సత్యాగ్రహులు నినాదాలు చేశారు.

వరంగల్‌లో 30 మంది అరెస్టు

వరంగల్, అక్టోబరు 27

వరంగల్ తాలూకా సింగారం, వంతిని గ్రామాలకుచెందిన బంజరు సాగుదార్లు తాలూకా ఆఫీసుముందు సత్యాగ్రహం జరిపారు.

పికెటింగ్‌కు తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ యం. మహబూబ్, సింగారం సర్పంచ్ శ్రీ డి. లక్ష్మీనరసింహారెడ్డి, వంతిని గ్రామ ఉపసర్పంచ్ శ్రీ సింగారం కొమరయ్యలు నాయకత్వం వహించారు.

పికెటింగ్ జరిపిన వారిలో 30 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వివిధ గ్రామాలకు చెందిన వందలాది మంది సాగుదార్లు పికెటింగ్ చేసినవారిని అభినందించారు.

పికెటింగుకు ముందుగా కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంవద్ద సభ జరిగింది. సింగారం గ్రామ బంజరు సాగుదార్ల కార్యాచరణ కమిటీ కన్వీనర్ సభకు అధ్యక్షతవహించారు. శ్రీ మోహనరావు, యల్. వెంకట్రామయ్య సభలో ప్రసంగించారు.

బంజరు సాగుదార్లు సింగారం గ్రామంలో మానేరు పారకేంద్రానికి కేటాయించిన 70 ఎకరాల బంజరాయి భూమిని పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వంతిని గ్రామంలో బంజరాయి భూములకు సంబంధించిన రాజకీయ బాధితులకు యిచ్చిన పట్టాలను రద్దు చేయాలని, ఆ భూమిని పేదలకు పంచాలని వారు కోరారు.

అరెస్టు చేయబడిన సత్యాగ్రహులను కోర్టు ముందు హాజరు పరుస్తారని తెలుస్తున్నది.

రేపల్లె తాలూకాలో 300 ఎకరాల ఆక్రమణ

గుంటూరు జిల్లా, రేపల్లె తాలూకా దిండి గ్రామంలో 300 ఎకరాల రెవిన్యూ బంజరును 7 గ్రామాలకుచెందిన 100 మంది వ్యవసాయ కార్మికులు ఆక్రమించుకున్నారు.

ఆక్రమణ పోరాటానికి శ్రీ చెంచు రామయ్య, శ్రీ కె. భూషణంలు నాయకత్వం వహించారు.

రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ ఆదేశం ప్రకారం 30, 31 తేదీలలో రెండు చోటలు తాలూకా కార్యాలయం ముందు పికెటింగ్ జరుపుతాయి.

మహబూబాబాద్‌లో

దాదాపు 23 గ్రామాలకు చెందిన 1000 మంది వ్యవసాయ కార్మికులు వరంగల్‌జిల్లా మహబూబాబాద్ తహశీల్దారు కార్యాలయం ముందు నేడు సత్యాగ్రహం జరిపారు.

రెండు గంటల పికెటింగ్ అనంతరం వారిని అరెస్టు చేశారు.

ఖమ్మం సభ సభ్యులు శ్రీ తీగల సత్యనారాయణ ప్రభృతులు పికెటింగ్ దళానికి నాయకత్వం వహించారు. ప్రభుత్వ భూములకు పట్టా లివ్వాలని వారు డిమాండ్ చేశారు.

గుంటూరులో 58 అరెస్టులు

గుంటూరు, అక్టోబరు 27

బంజర్లను పేదలకు పంచాలని, సత్యాగ్రహులపై కేసులను ఉపసంహరించాలని నేడు యిక్కడి కలెక్టరు ఆఫీసును చుట్టుముట్టిన దాదాపు 300 మంది బంజరు సత్యాగ్రహులలో 58 మందిని పోలీసులు అరెస్టు చేసి నగరంపాలెం పోలీసు స్టేషన్‌లో వుంచారు.

సత్యాగ్రహులు ఉత్తేజింపు నేటి ఉదయం పది గంటలకు పట్టణ కమ్యూనిస్టు సమితి సభ్యుడు శ్రీ మాలకొండ రాయుడు, శ్రీ తుపాకుల వెంకటేశ్వర్లు, తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ తొన్నల శివారెడ్డి, పేద కాకానికి చెందిన శ్రీ పూల వెంకయ్య, శ్రీ నాగభూషణం, వెలగళ్ళ గ్రామాల కార్యకర్తల నర్సయ్య ప్రభృతుల నాయకత్వాన జరిగింది.

ఈ ప్రదర్శనలో ఆమళ్ళమూడి, పొన్నె

మిగతా 2 వ పేజీలో

రక్షణ కార్యక్రమం



By Agreement With Sankar's weekly

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో

జౌళి కార్మికుల నిరసన సమ్మె

హైదరాబాద్, అక్టోబరు 27

రాష్ట్ర జౌళి కార్మిక కార్యాచరణ సంఘం విజ్ఞప్తి ననుసరించి వేతనాల హెచ్చింపు రెండవ వేతన సంఘం సిఫారసులను అమలు పెట్టవలసిందిగా డిమాండ్‌చేస్తూ రాష్ట్ర వ్యాపితంగా జౌళిమిల్లు కార్మికులు నేడు నిరసన సమ్మె చేశారు.

పెద్ద కాకానికోని హేమలతా టెక్స్‌టైల్స్, తీరాంలోని కోఆపరేటివ్ స్పిన్నింగ్‌మిల్లు, వరంగల్ అజాంజాహి మిల్లు తిరువతి కాటన్‌మిల్స్, వెంకటాచలపతి మిల్స్, ఆదోనిలోని కొత్తరాయలసీమ మిల్లులలో సమ్మె నూటికి నూరుపాళ్ల విజయవంతమైంది.

మిల్లు యజమానులు మొండి పైఖరికి విరసనగా సంయుక్త కార్యాచరణ సమితి యిచ్చిన పిలుపు మందుపని విరసన సమ్మెను జయప్రదం గావించిన కార్మికులకు సంయుక్త కార్యాచరణ సమితి కన్వీనర్లు శ్రీయుతులు అమరోకరావు, డి. అప్పయ్య ఒక ప్రకటనలో తమ అభినందనలు తెలియజేశారు.

తక్కువ వేతనాలు గల జౌళిమిల్లులోని

(మిగతా 2 వ పేజీలో)

మద్యనిషేధం ఎత్తివేత నిర్ణయంపై రిట్ త్రోసివేత

హైదరాబాద్, అక్టోబరు 27

ఆంధ్రప్రాంతంలో మద్యనిషేధాన్ని ఎత్తివేయాలని రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్‌చేస్తూ పెట్టుకున్న రిట్ పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు త్రోసిపుచ్చింది.

ఈ విషయమై రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వు చట్టం ప్రకారం చెడు ఏమీ కాదని, రాజ్యాంగం, న్యాయసంబంధమైన చిక్కులు ఏమీ లేవని హైకోర్టు తన తీర్పులో పేర్కొన్నది.

మద్యనిషేధాన్ని ఎత్తివేయటానికి గల కారణాలను ప్రభుత్వ ఉత్తర్వులో పేర్కొనడం జరగలేదని పిటిషనర్ తమ రిట్‌లో పేర్కొన్నారు.

ఇందిరాగాంధీతో, వీరేంద్ర పాటిల్ చర్చలు

ప్రధానమంత్రి, కాంగ్రెస్ అధ్యక్షులమధ్య ముఖాముఖి చర్చలు జరగాలని సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 27

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీతో నేటి ఉదయం ఇక్కడ 45 నిమిషాలు చర్చలు జరిపారు. నవంబరు 1 న కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి ముందుగా శ్రీ నిజలింగప్పను కలుసుకొని అపోహలను తొలగించుకొనేందుకు అంగీకరించవలసిందిగా ఆయన ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

ప్రధాని వర్తమానంపై శ్రీ వీరేంద్రపాటిల్ ఢిల్లీ వచ్చి ప్రధానితో చర్చలు జరిపారు. కాంగ్రెసుపార్టీ లోని ప్రస్తుత సంక్షోభాన్ని వారిరువురు చర్చించినట్లు తెలుస్తున్నది.

ఈ సమావేశానంతరం శ్రీ పాటిల్ పత్రికల వారితో మాట్లాడుతూ కాంగ్రెసు అధ్యక్షులతో చర్చలకు అంగీకరించమని ప్రధానికి తాను విజ్ఞప్తి చేశానన్నారు.

కేవలం సమిషాలపాటు క్రితంలో మన్నదూ ప్రధానితో అనుకోకుండా జరుపబడేదు. ప్రభుత్వం పనిచేయడానికి, పార్టీ నిర్మాణంలోను ఏ ప్రయోజనంకొరకు ఐక్యతవుండాలో ప్రధాని వివరించారు. గతాన్ని మరచిపోయి పార్టీలో ఐక్యతను కాపాడమని శ్రీ పాటిల్ ప్రధానిని కోరారు.

శ్రీ నిజలింగప్ప శ్రీమతి ఇందిరా గాంధీల సమావేశం ప్రస్తుత కాంగ్రెసులోని సంక్షోభాన్ని పరిష్కరిస్తుందా అని ప్రశ్నించగా అగ్ర నాయకులలోని అసమ్మతికారులను కొలగించుకొనేందుకు ఈ సమావేశం అవసరమని శ్రీ వీరేంద్రపాటిల్ చెప్పారు.

కాంగ్రెస్ అధ్యక్షునికి సోషలిజంలో నమ్మకముందని కాబట్టి విధానాలు, సిద్ధాంత విషయంలో భిన్నాభిప్రాయమన్న ప్రశ్నే లేదన్నాడు. కేవలం దృక్పథాలు, వైఖరులలో వ్యత్యాసం మాత్రమే వున్నదన్నాడు.

కాంగ్రెస్‌లోని పరిణామాలవల్ల కాంగ్రెస్ వాదులంతా ఆందోళన చెందుతున్నారని శ్రీ పాటిల్ చెప్పారు. దేశానికి సుస్థిర ప్రభుత్వాన్ని ఇవ్వగలిగింది కాంగ్రెస్ ఒక్కటే నని గుర్తించాలన్నాడు.

పార్టీ కార్యక్రమాలను అమలుజరపాలని

మిగతా 2 వ పేజీలో

ప్రైవేట్ రంగంలో స్కూటర్ల ఉత్పత్తికి ప్రభుత్వ అనుమతి

న్యూఢిల్లీ, అక్టోబరు 27

స్వదేశ సాంకేతిక పరిజ్ఞానంతోను, వస్తువులతోను స్కూటర్లు నిర్మించేందుకు ఉత్పత్తిదారులకు అనుమతి యివ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

దేశంలో పెరుగుతున్న డిమాండ్. దేశంలో ఉత్పత్తి చేసిన స్కూటర్ల అధిక ధరల దృష్ట్యా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. యిటువంటి చిన్న రకాల ఉత్పత్తులకు కూడా విదేశ సహకారాన్ని నిరాకరించేందుకు ప్రభుత్వం ఈ వైఖరిని అవలంబిస్తున్నది.

ప్రయివేట్ రంగంలో స్కూటర్ల ఉత్పత్తి చేసేందుకు కొత్త యూనిట్లు ఏర్పాటు అనుమతికై అప్లికేషన్లు పెట్టుకోవలసిందిగా ప్రభుత్వం కోరింది.

రాష్ట్ర పరిశ్రమలకు రు. 220 కోట్లు

హైదరాబాద్, అక్టోబరు 27

నాలుగవ ప్రణాళికా కాలంలో పరిశ్రమలకు రు. 220 కోట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఇందులో రు. 190 కోట్లను ప్రభుత్వ రంగంలోను, మిగిలిన రు. 30 కోట్లను ప్రైవేట్ రంగంలో కేటాయిస్తారు.

పరిశ్రమల శాఖ సలహా కమిటీ సమావేశంలో మాట్లాడుతూ లైసెన్సులు కేటాయించటం మొదలయిన కార్యక్రమాలను పూర్తిచేయటం జరిగిందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియచేశారు.

అగ్గిగుండాలవద్ద రు. 5.6 కోట్లతో స్పిన్నింగ్ ప్రాజెక్టును, విశాఖపట్నం జింక్ స్మెల్టింగ్ కర్మాగారాన్ని రు. 12 కోట్లతోనూ, హైదరాబాద్ దగ్గరలోవున్న చౌలాపల్లి వద్ద రెండవ కేబుల్ ఫ్యాక్టరీని రు. 10 కోట్లతోను ఏర్పాటు చేయటం జరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

సమతూకపు అభివృద్ధికోసం పారిశ్రామికాభివృద్ధికి నాలుగవ ప్రణాళికలో రు. 288 కోట్లు కేటాయించాలని ఎకనామిక్ రీసెర్చి కౌన్సిల్ తీర్మానించింది. తన నివేదికలో పేర్కొన్నది. అయితే పారిశ్రామికంగా వెనుకబడివున్న ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కనీసం రు. 500 కోట్లు అయినా కావాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నదని ముఖ్యమంత్రి తెలియచేశారు.

శాంతి పబ్లిక్ పబ్లిషర్స్ ఆనంద్ భర్తృపత్ని, ఆమె మనసు, ప్రవర్తన పేరుకు తగినవి. అందరూ అందించేభర్త, ఆదరించే ఆత్మీయుడున్నారు. కాని శాంతి అశాంతి పాలైంది. పడేళ్ళ సంసార జీవితంలో మాధుర్యాన్ని కావాలనుకొన్న తన కోరికకు యింకా ఫలించలేదు. సంతానం కోసం పూజించని దైవంలేదు, చూడని డాక్టరు లేరు. చివరకు మిగిలింది 'గొడుగులు' అనిలోకు విచ్చిన బిరుదు, ఆగని కన్నీటి ప్రవాహం! ప్రతి తప్పక చూడవలసిన కుటుంబకథ!

రెడ్డిలాండ్ కు మెట్రోలు వారి అందం
ధర్మపత్ని
NAVRANG

పెట్టుబడి లేకుండా శైనా వ్యాపారం ఉంటుందేమో గాని, అబద్ధాలు లేకుండా ఏ వ్యాపారమూ వుండదు.
లక్ష్మీపతి
జెమిని సమర్పించు
మనుషులు మారాలి
దర్శకత్వం వి. మధుసూదనరావు

పంజాబ్ నాయకుడు పెరుమాన్ మృతి

74 రోజుల నిరశనదీక్ష అనంతరం

చండీఘర్, అక్టోబరు 27

చండీఘర్‌ను పంజాబ్‌లో విలీనం చేయాలని గత 74 రోజులుగా నిరాహారదీక్ష చేస్తున్న శ్రీ దర్శన్‌సింగ్ పెరుమాన్ యీరోజు మరణించారు.

స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న 15 సంవత్సరాల శ్రీ దర్శన్‌సింగ్ యీరోజు మధ్యాహ్నం 3.30 గంటలకు మృతి చెందినట్లు ఆకస్మికంగా ముఖ్యమంత్రి శ్రీ గుర్నాం సింగ్ 4.30 గంటలకు ప్రకటించారు. ఆగస్టు 15 తేదీన నిరాహారదీక్ష ప్రారంభించిన శ్రీ పెరుమాన్ నిరశన విరమణకై కేంద్ర, రాష్ట్ర నాయకులు చేసిన అభ్యర్థనను త్రోసిపుచ్చారు.

అమృతసర్‌లోని వి. జె. ఆస్పత్రిలో ఆయన మృతిచెందారు. శ్రీ పెరుమాన్‌ను మూడు వారాల క్రితం యీ ఆస్పత్రిలో చేర్పించారు.

ప్రతిరోజు దిగజారుతున్న పెరుమాన్ పరిస్థితి వారంక్రితం తిరిగి కోలుకోలేని స్థితికి చేరుకున్నది.

శ్రీ పెరుమాన్ నిరాహార దీక్షను ప్రారంభించి రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షపదవికి రాజీనామా చేశారు.

ప్రభుత్వ లాంఛనాలతో శ్రీ పెరుమాన్‌కు దహన సంస్కారాలు జరుగుతాయని ముఖ్యమంత్రి గుర్నాంసింగ్ తెలియచేశారు.

శ్రీ పెరుమాన్ భౌతికకాయాన్ని ఆయన స్వగ్రామమైన పెరుమాన్‌కు తీసుకుని వెళ్ళి అంత్యక్రియలు జరుపుతారు. కొన్ని రోజుల క్రితం ఆయన కోరుకున్న ప్రకారమే అంత్యక్రియలు జరుగుతాయి.

రాజకీయ సమస్యపై నిరాహారదీక్ష చేసి జీవితాన్ని అర్పించిన నాయకులలో శ్రీ పెరుమాన్ మూడవవారు. లాహోర్ కుట్ర కేసులో భగత్‌సింగ్‌తోపాటు కేసులో ఇరికించబడిన శ్రీ జతీన్‌దాస్ 63 రోజులు నిరాహార దీక్షచేసి మృతి చెందారు.

తదుపరి ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటు చేయా

[మిగతా 2 వ పేజీలో]



పాస్టరినా ఎన్నిక

ప్రపంచకార్మిక సమాఖ్య అధ్యక్షులుగా

బుడాపెస్టు, అక్టోబరు 26

ప్రపంచ కార్మిక సమాఖ్య అధ్యక్షులుగా ఉరుగ్వేకు చెందిన సెనార్ ఎన్రిక్ పాస్టరినా నేడు ఎన్నికైనట్లు హంగరీ వార్తా సంస్థ తెలియజేసింది.

పాస్టరినా వయస్సు 51. కార్మిక సమాఖ్య అధ్యక్షులుగా వుండి ఇటీవలె పదవీరోయిన బిటాస్కి స్థానంలో ఆయన ఎన్నికైనారు. బిటాస్కి ఇటలీ దేశస్థుడు.

సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా పైరెబెన్సన్ ఎన్నికైనారు.

పది రోజులనుండి యిక్కడ జరుగుచున్న ప్రపంచ కార్మిక సమాఖ్య మహాసభ నేడు ముగిసింది.

మహాసభ రూపొందించిన ప్రధాన పత్రాన్ని ఇటలీ ఆమోదించలేదు. దుమేనియా, క్యూబాలు ఓటింగులో పాల్గొనలేదు.

'మార్క్సిస్టులు ఒంటిత్తు

వైఖరి : కేరళ ప్రభుత్వ పతనంపై తూర్పు జర్మనీ వ్యాఖ్య

(విశాలాంధ్ర విలేకరి)

బెర్లిన్, అక్టోబరు 26

కేరళ ప్రభుత్వ పతనంపై తూర్పు జర్మనీ ప్రభుత్వ రేడియో గత శుక్రవారాల్లో వ్యాఖ్యానించింది. కేరళలో మొదటి కమ్యూనిస్టు మంత్రివర్గం ఏర్పాటు. అది రద్దుచేయబడిన విషయం. గత సార్వత్రిక ఎన్నికల్లో ఏయే పార్టీల ఐక్య సంఘటన సాధించిన పూర్తి మెజారిటీని గురించి వివరించింది.

రేడియో వ్యాఖ్యానంలో ఈ క్రింది విషయాలు తెలియజేయబడ్డాయి

1964 లో భారత కమ్యూనిస్టుపార్టీ నుండి వెళ్ళిపోయిన వారితో ఏర్పడ్డ పార్టీ ఏయే ఐక్యసంఘటన పార్టీలతో కల్లా పెద్దది. వీరు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) అనే పేరును తగిలించుకొన్నారు.

ఈ తిరుగుబాటు కమ్యూనిస్టుపార్టీ ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం యొక్క విధానాలన్నింటికి వ్యతిరేకమైన వ్యూహాలు రూపొందించుటకు ఈ తరంలో లభించిన సదవకాశమయింది.

కనీస కార్యక్రమం ప్రాతిపదికపై కలిసి పనిచేయుటకు పోరాడ పార్టీ అయిన భారత కమ్యూనిస్టుపార్టీ గత కొద్ది నెలలుగా దర్పాలు జరపాలని మార్క్సిస్టుపార్టీని ఆహ్వానిస్తూ వచ్చింది. ఈ విధానం కొంత అభివృద్ధి కూడా జరిగింది.

ప్రస్తుత పరిస్థితులకు పూర్తి బాధ్యత 1964 లో భారత కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికలు తెచ్చిన పిడికెడుమందే వారు అవలంబిస్తున్న వైఖరికి వారు ప్రజలకు, చరిత్రకు సమాధానం చెప్పుకోవలసివుంటుంది. వామపక్షపార్టీలన్నీ డిమాండ్ చేస్తున్నట్లుగా వామపక్ష శక్తులన్నీ తప్పనిసరిగా ఐక్యంకావలసిన ప్రస్తుత పరిస్థితిని నేటివరకూ వారు గుర్తించలేదు.

రెండు రాష్ట్రాలు కేరళ, పశ్చిమ బెంగాల్ లో ప్రధానంగా కేంద్రీకరించింది.

ప్రస్తుతం కేరళలో వామపక్ష ప్రభుత్వానికి పట్టిన గతి బెంగాల్ ఐక్యసంఘటన ప్రభుత్వంలో నిరంతరం సాగుతున్న అంతర్గత తగాదాలకు కారణం మార్క్సిస్టు పార్టీ అవలంబిస్తున్న ఒంటెత్తు వైఖరే.

తన ప్రాధాన్యాన్ని పెంచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వంలో తన అధికారాన్ని దుర్వినియోగంచేసి వామపక్షశక్తులన్నీ ఐక్యతను అత్యల్ప అంశంగా భావించింది.

ఇరు వామపక్ష పార్టీలను ప్రధానంగా మాతోడపార్టీ అయిన భారత కమ్యూనిస్టుపార్టీని రూపుమాపేందుకు ప్రయత్నించింది అందువల్లనే కేరళ ప్రభుత్వం పతనమైంది.

వ్యాపారజాతీయకరణ ప్రశ్నపై యూనియన్ నాయకులు శ్రీగిరి రాష్ట్రపతిగా ఎన్నికకాకుండా కేంద్ర ప్రభుత్వంలోనూ అధికార కాంగ్రెస్ పార్టీలోనూ పన్నిన గుత్తపెట్టుబడి దారుల ప్రతినిధులు వెనక్కినెట్టబడిన తరుణంలోనూ, అన్ని వామపక్ష శక్తులు సత్వరం ఐక్యం కావలసిన ఈ సమయంలో కేరళ ప్రభుత్వం పతనం చెందటం దురదృష్టకరమైన విషయం. భారత జాతీయ రాజకీయ రంగంలో ప్రగతిశీలమైన విధానాలను రూపొందించుటకు ఈ తరంలో లభించిన సదవకాశమయింది.

బాంబుప్రేలుళ్ళతో సంబంధంగల 48 మంది అరెస్టు

అహమ్మదాబాద్‌లో

అహమ్మదాబాద్, అక్టోబరు 27

ఇటీవల అహమ్మదాబాద్‌లో జరిగిన బాంబు పేలుళ్ళతో సంబంధంవున్న ఒక వ్యక్తిని తప్ప తక్కిన వారిని అరెస్టుచేసినట్లు పట్టణ పోలీసులు నిన్న తెలియజేశారు.

ఇటీవల పట్టణంలో జరిగిన రెండు బాంబు ప్రేలుళ్ళ సంబంధాలలో మొత్తం 48 మందిని అరెస్టుచేయటం జరిగిందని వారు చెప్పారు. ఈ ప్రేలుళ్ళలో మొత్తం నలుగురు మరణించారు.

పట్టణంలో మొత్తం 25 బాంబులు తయారు చేయబడ్డాయని పోలీసుల అంచనా. వీటిలో 18 బాంబులను కనుగొన్నారు. బాంబు ప్రేలుళ్ళలో గాయపడి ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఒకవ్యక్తి వల్ల తక్కిన బాంబుల సమాచారం తెలియవచ్చునని వారు అనుమానిస్తున్నారు. తప్పించుకొనిపోయిన వ్యక్తిని గురించి సమాచారం అందజేసిన వారికి రు. 200 బహుమానం యివ్వబడుతుందని పోలీసులు ప్రకటించారు.

బాంబుల నిర్మాణంలో చాలా చిన్నవని వారు తెలియజేశారు. చిన్న రెండు బాంబుల ప్రేలుళ్ళు సంభవించిన దరియాపూర్, జమాల్‌పూర్‌లలో ఈ బాంబులు తయారు చేయబడినవని పోలీసుల అంచనా.

అసలు కారణమేమిటి రెండు బాంబులను మాత్రమే తయారు చేశాడు. బాంబులు తయారుచేసే నిష్ణాతి అతని దగ్గర నుండి స్వాధీనమైన వారు మిగతా బాంబులను తయారు చేశారు.

జమాల్‌పూర్‌లో జరిగిన బాంబు పేలుడు, బాంబులను పూర్తి పెడుతుండగా సంభవించినది పోలీసులు తెలియజేశారు.

ఆత్మరక్షణార్థం ఈ బాంబులను వుపయోగించటం జరిగిందని పోలీసులు జరిపిన దర్యాప్తు వల్ల తెలుస్తున్నది.

బాంబుల వుత్పత్తిలో ఏ ఏ పదార్థాలను వుపయోగించింది. అని ఎక్కడనుండి లభ్యమైన విషయము పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. వీటి వుత్పత్తికి నలుగురు వ్యక్తుల ఆర్థిక సహాయాన్ని అందజేశారని తెలియవచ్చింది.

పట్టణంలో పరిస్థితి ప్రశాంతంగా వుంది. కాని గస్తీవర్గాలను మాత్రం కట్టుదిట్టం చేయటం జరిగింది.

ముఖ్యంగా షాహ్‌పూర్ ప్రాంతంలో గస్తీవర్గాలను తీవ్రతరం చేశారు. నాలుగు రోజుల క్రితం ఈ ప్రాంతంలో ఒక బాంబుని కత్తితో పొడవడం జరిగింది. ఈ ప్రాంతంలో అంగళ్ళను మూసివేశారు.

జమాల్ ప్రాంతంలో గతరాత్రి 10 గంటలకు బాంబుప్రేలుడుసంభవించిందన్న వార్త అందగానే పోలీసు అధికారులు త్వరితగతిన అక్కడికి వెళ్ళారు. కాని అసలు విషయం వేమిటంటే, ఎలక్ట్రిసిటీ ట్రాన్స్‌ఫార్మర్ పేలి శబ్దం విని ఎవరో పోలీసులకు పై విధంగా సమాచారం అందజేశారు.

బంజరు సాగుదార్ల పికెటింగ్

(1 వ పేజీ తరువాయి)

కల్లు మున్నగు గ్రామాలకు చెందిన వారు పాల్గొన్నారు.

నెల్లూరులో లాఠీఛార్జీ

నెల్లూరు కలెక్టరు ఆఫీసు ముందు సాధ్ మోహన్, వెల్లంటి, మాలపేట, నక్కపురం గ్రామాలకు చెందిన దాదాపు 200 మంది వ్యవసాయ కార్మికులు నేటి ఉదయం పికెటింగ్ చేశారు.

ఈ సత్యాగ్రహ ఉద్యమానికి జిల్లాకార్యదర్శి కామ్రేడ్ శ్రీ పాములు దిక్షితులు, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ శ్రీ నిమ్మల చెంచయ్య నాయకత్వం వహించారు.

కలెక్టరు ఆఫీసు ప్రధాన ద్వారాల వద్ద పికెటింగ్ చేస్తున్న వ్యవసాయ కార్మికులపై పోలీసులు అమానుషంగా లాఠీఛార్జీ చేశారు. లాఠీఛార్జీవల్ల కొందరు కార్మిక నాయకులు గాయపడ్డారు.

నెల్లూరు 21 మైళ్ళ దూరంలోగల మూలపేడనుండి వ్యవసాయ కార్మికులు కాలినడకనవచ్చి సత్యాగ్రహంలో పాల్గొన్నారు. నేటి సత్యాగ్రహంలో కొందరు మహిళలు కూడా పాల్గొన్నారు.

మంగళగిరిలో

మంగళగిరి, అక్టోబరు 27

మంగళగిరి డిప్యూటీ తహశీల్దారు కార్యాలయం ముందుగా దాదాపు 600 మంది వ్యవసాయ కార్మికులు నేటి రోజు ఉదయం 11 గంటలనుండి పికెటింగ్ జరిపారు.

సూతక్కి, పెనుమర్రు, కంతేరు, నంబూరు, అత్కూరు మొదలైన గ్రామాల నుండి వచ్చిన వ్యవసాయ కార్మికులు మంగళగిరి దేవస్థానం ఘాటులు ఆక్రమించి నిరసనగా ఈ పికెటింగుకార్యక్రమంలో పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులు పట్టణ కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంనుండి తాలూకా కార్యాలయంవరకు ఈ రేగింపుగా వెళ్ళి మధ్యాహ్నం 3 గంటలవరకు బంజరు సాగుదార్ల పికెటింగ్ జరిపారు.

పికెటింగ్ అనంతరం జరిగిన బహిరంగ సభకు శ్రీ రావూరి శివారెడ్డి అధ్యక్షత వహించారు. తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య బంజరు ఆక్రమణదారుల కార్యాలయం కమిటీ కన్వీనర్ శ్రీ వానిరెడ్డి మల్లిఖార్జునరావు, కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ కంతే వెంకటేశ్వరరావు బంజర్ల ఆక్రమణ పోరాట ఉద్యమాలను స్థానిక సమస్యలను వివరించారు. శ్రీ చిమ్మనగారి మోహనం వక్తలను సభికులకు పరిచయం చేశారు.

జనగామలో

గబ్బెట గ్రామానికి చెందిన వ్యవసాయ కార్మికులు శ్రీ అర్. మల్లారెడ్డి, శ్రీ వి. రామస్వామిల నాయకత్వాన వరంగల్‌జిల్లా జనగామలోనూ కార్యాలయం ముందు సత్యాగ్రహం జరిపారు.

రేపు ఇద్దన్నపేటకు చెందిన దళం శ్రీదుల్ల నర్సిరెడ్డి, 20 వ తేదీన నాగిరెడ్డిపల్లె దళానికి శ్రీ సర్వారెడ్డి, 30 వ తేదీన రామనాథపల్లి, తిరిగొప్పుల గ్రామాల దళానికి శ్రీ డి. వి. గౌడ్, 31 వ తేదీన పిరన్నపేట కొడకండ్ల దళానికి జనసంఘటనకు శ్రీ వి. ఆంజనేయులు, శ్రీ వి. మల్లారెడ్డిలు నాయకత్వం వహిస్తారు.

కృష్ణా, గోదావరి జిల్లాల్లో 7500 గొట్టపు బావులు

హైదరాబాద్, అక్టోబరు 26

కృష్ణా, పశ్చిమగోదావరిజిల్లాల డెల్టా ప్రాంతాలలోను, మెట్టప్రాంతాలలోను భూగర్భ జలాల అభివృద్ధికి భారత భూగర్భ పరిశోధక శాఖ ఒక పథకాన్ని రూపొందించింది.

ఈపథకం ప్రకారం పైప్రాంతాలకుచెందిన కొన్ని ప్రదేశాలను ఎన్నికచేసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో ఆయా ప్రదేశాలలో 7500 గొట్టపు బావులను త్రవ్వుతారు. ప్రాయోగికంగా ఇంతవరకు 24 గొట్టపు బావులను త్రవ్వారు.

ఆంధ్రప్రదేశ్‌లో అనేక పథకాలను గురించి భారత భూగర్భశాఖ పరిశీలన జరిపింది. తాండవ రిజర్వాయరు ప్రాజెక్టు, మంజీరా నీటిసరఫరా పథకం, మూసీవాగు, కప్పలవాగు, వంశధార ప్రాజెక్టు, పైలవరం డామ్‌సైటు, వట్టిచెర్ల, సంపా, కల్యాణి రిజర్వాయర్ ప్రాజెక్టులు మొదలగు వానిని గురించి పరిశీలన జరిపింది.

యుగోస్లావియాలో భూకంపం

బెల్గ్రేడ్, అక్టోబరు 27

భారతీయ కాలమానం ప్రకారం నిన్న రాత్రి 9 గంటల ప్రాంతంలో పశ్చిమ యుగోస్లావియాలో సంభవించిన భూకంపంవలన కనీసం ఒకరు మరణించారు. అనేక భవనాలు దెబ్బతిన్నవి - కొన్ని పూర్తిగా ధ్వంసమైనవి.

వందలాది ప్రజలు గాయపడ్డారని, వారందరూ ఆస్పత్రులలో చేర్చబడ్డారని యుగోస్లావియా వార్తాసంస్థ తాంజుగ్ తెలిపింది.

భూకంపం కేంద్రస్థానం డ్రాగెబ్ పట్టణానికి దక్షిణంగా 160 కిలోమీటర్ల దూరంలో వున్నట్లు రికార్డు అయింది.

ప్రపంచ ఆంధ్రుల మహాసభకు రాష్ట్ర ప్రభుత్వ సహాయం

శాసనసభ్యుల విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 27

హైదరాబాద్‌లోత్వరగా ప్రపంచఆంధ్రుల మహాసభలనుజయవంతంచేయటానికోసం తొంభై మంది శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి మెమోరాండం సమర్పించారు.

వివిధ రాజకీయపార్టీలకు చెందిన 53 మంది శాసన సభ్యులు ఈ మెమోరాండంపై సంతకం చేశారు.

అనైక్యతను సృష్టించిన ప్రస్తుత పరిస్థితిలో అటువంటి మహాసభ జరపటం తెలుగు జాతుల ప్రజల మధ్య భావ సమైక్యతకు దోహదం చేయగలదని వారు పేర్కొన్నారు. మహాసభలను నిర్వహించేందుకు 18 నెలల క్రితం ఏర్పడిన సన్నాహక కమిటీ ప్రాథమికకార్యక్రమాలను నిర్వహిస్తున్నదని సన్నాహక కమిటీ కన్వీనర్ శ్రీ డి. విశ్వేశ్వరరావు తెలియజేశారు. ప్రభుత్వం మహాసభ విజయవంతం అయ్యేందుకు హృదయపూర్వక సహకారంయిచ్చినట్లయితే మహాసభలు మంచి ప్రయోజనాలను సాధించగలవని ఆయన అన్నారు.

మెమోరాండంపై సంతకం చేసినవారిలో మంత్రి శ్రీ అప్పలనాయుడు, టి. వీరభద్రరావు, డి. నారాయణరెడ్డి, సుబ్రహ్మణ్యం అప్పన్నదొర, జి. నాగభూషణం, యం. ఆనందం, అప్పారావు, కె. రామచంద్రారెడ్డి, పూల సుబ్బయ్య, వి. వి. రాఘవాచారి తదితరులున్నారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవం

ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవాన్ని జరుపుకునేందుకు రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ వి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షతన ఒక కమిటి ఏర్పడింది.

శ్రీయుతులు దేవులపల్లి రామానుజరావు, ఎ. ఆర్. కృష్ణా, ఎ. రామచంద్రారెడ్డి, పి. కె. టి. రాజు, ఎ. ఆర్. కృష్ణ, ఎ. రామచంద్రారెడ్డి

సంగారెడ్డిలో బంజరు సత్యాగ్రహోద్యమ ఉధృతి

వ్యవసాయ కార్మికులలో అపూర్వ సంచలనం

సంగారెడ్డి, అక్టోబరు 27

సంగారెడ్డి తాలూకా వ్యవసాయ కార్మికులు జిల్లా కలెక్టరు, తహశీల్దారు కార్యాలయాల ముందు ఈ నెల 10 నుండి సత్యాగ్రహం ప్రారంభించారు.

ఈ నెల 22 వ తేదీన శ్రీ భూమిరెడ్డి నాయకత్వాన 80 మందితో ఒక దళం జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు శ్రీ పెంటయ్య (వెల్లూరు) నాయకత్వాన 70 మందితో మరో దళం తహశీల్ కార్యాలయం ముందు సత్యాగ్రహం చేశారు.

ఈ నెల 23 వ తేదీన జి. దాగయ్య, ఎం. నీలాయి సంగిలిపోడ నాయకత్వాన 27 మంది సత్యాగ్రహులతో ఒక దళం, ఈనెల 24 వ తేదీన మద్దిసంటయ్య నాయకత్వాన 30 మందితో ఎస్. పాపయ్య, ఏబూసు లచ్చయ్యల నాయకత్వాన ఒకదళం, జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు సత్యాగ్రహం చేశారు.

ఈనెల 24వ తేదీనే శ్రీ మోదిదాయ్య, మహ్మద్ హుసేన్‌ల నాయకత్వాన తహశీల్దార్ కార్యాలయం ముందు సత్యాగ్రహం జరిపారు.

జిల్లా కలెక్టరు, తహశీల్దారులకు మెమోరాండాలు సమర్పించారు.

శ్రీయుతులు ఎం. కె మొయినుద్దీన్, కె. నారాయణరెడ్డి, తదితరు లందరినీ అరెస్టుచేసి తీర్వాత తిరిగి ఎదుట చేశారు.

పేద సాగుదార్లపై పెత్తందార్ల దాడి

వెంకాపురం హరిజనుల పంట ధ్వంసం:

వరంగల్, అక్టోబరు 26

వరంగల్ తాలూకా వెంకాపురం గ్రామ బంచరాయిని సాగుచేస్తున్న హరిజనులు శ్రీ వెంకలపల్లి సైలి, మేడా నారాయణలను గ్రామసర్పంచ్, పిండి ఐలయ్యలు యిటీవల వెళ్ళగొట్టి ఆ బంజరు భూమిలో పెరిగిన కంది పంటను ధ్వంసం చేశారు.

హరిజనులు తీవ్ర ఆందోళనా పూరితులై [illegible] అప్పుచేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ఈ సందర్భంగా కొయింపేట కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులైన శ్రీయుతులు చక్కెర కనకయ్య, చినరాజయ్య, చినమల్లయ్య, సోమయ్య, సాయంకొత్తకుంట చంద్రమౌళి, కమ్మరి సత్తయ్య, చంద్రయ్య, పోలోజు వీరయ్య, వెంకటయ్య, సి. హెచ్. కొచురయ్య, ఎక్కాల వీరయ్యలను పోలీసులు అరెస్టుచేసి జెయిల్ పై విడుదల చేశారు.

కానీ, గ్రామ పెత్తందార్ల వల్ల పాడిక పైభరితో పోలీసులు వారి తరపున 4 గురిని మాత్రమే అరెస్టు చేశారు.

ఆ గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొని వుంది.

ధర్మసాగరంలో రౌడీ గ్యాంగు దాడులు

వరంగల్ తాలూకా ధర్మసాగరం గ్రామంలో రావుల ముకుందరెడ్డి, ఉప్పు వర్గానికి చెందిన చంద్రయ్య అనే రాజీ నేస్తులు ఈ నెల 14 వ తేదీన ఉప్పు గౌరయ్య యింటిపై దాడి చేశారు. ఈ రౌడీ గ్యాంగు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులైన పొన్నాల లక్ష్మయ్య, తోకల తిరుపతిరెడ్డిలపై దాడిచేశారు.

ఈ నెల 20 వ తేదీ పండుగ రోజున ఈ వ్యక్తులు అమానుషంగా దాడులు జరిపింది. కమ్యూనిస్టు కార్యకర్తలు, సానుభూతిపరులు కమంతట తాము వుండగా పోలీసులు కలుగజేసుకొని 100 మందికిపైగా కేసులు పెట్టారు.

పేదమూరులో సాగుదార్లకు పట్టాలు

తెనాలి, అక్టోబరు 27

గుంటూరు జిల్లా తెనాలితాలూకా పేదమూరు గ్రామంలోని ఎ. 7.75 డొంక పోరంబోకును 24 మంది సాగుదార్లకు, కూడా - ఒక ఇంటి స్థలమునకు, - తాలూకా తహసీల్దారు ఈ నెల 24 వ తేదీ పట్టాల ప్రదానం చేశారు. ఈ పట్టాలు పొందిన వారిలో పేదమూరు, వరహాపురం, క్రాపు, ఎల్లదాడు గ్రామాలకు చెందిన వ్యవసాయ కార్మికులున్నారు.

ఈ ప్లాట్లులో యింకా ఎ 8.25 భూమిని మరొక 23 మందికి పట్టాలు యివ్వాల్సి వుంది. వీరికిసూడా త్వరలో పట్టాలు ఇస్తానని తహసీల్‌దార్ చెప్పారు. సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు నుండి తాలితా రాగానే 40 మందికి ఇళ్ళ స్థలాలకు పట్టాలు ఇవ్వబడు తాయని చెప్పారు.

ఈకార్యక్రమంలో పేదమూరు గ్రామసర్పంచ్ శ్రీసజ్జా వీరరాఘవయ్య తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ మంచాల విజ్ఞప్తి చేశారు.

రైతులు చెల్లించే లెవీ ధాన్యం వివరాలు

ఏలూరు, అక్టోబర్ 27

పశ్చిమ గోదావరిజిల్లాలో రైతులుచెల్లించవలసిన లెవీ ధాన్యం వివరాలను జిల్లాకలెక్టర్ ఒక పత్రికా ప్రకటనద్వారా తెలియజేశారు.

సాధ్యమైనంత 5 నుండి 10 ఎకరాలు మించకుండా సాగుచేసిన రైతు ఎకరానికి 2 క్వింటాళ్ళు చొప్పున, 10 ఎకరాలకు మించి సాగు జరిపిన రైతు ఎకరానికి 3 క్వింటాళ్ళు చొప్పున, తమ కేటాయింపు మిల్లు (ఎజెంటు)కు అందజేసి లెవీ ధాన్యం తాలూకు రశీదులు పొందవలసి వుంది.

సివిల్ సప్లయిస్ అధికారులు అడిగినప్పుడు రశీదులు చూపించవలసి వుంటుంది. లెవీ నోటీసులు జారీచేయని రైతులుండినూ ధాన్యం స్వీకరించడం జరుగుచుందని జిల్లా కలెక్టర్ ఆ పత్రికలో తెలియజేశారు. (ఎ. పి.)

రాష్ట్రాల సంధ్య ఆహార ధాన్యాలదొంగరవాణా

నిఘాశాఖచే 12 మంది అరెస్టు

హైదరాబాద్, అక్టోబర్ 27

ఆంధ్రప్రదేశ్ సుచి. తమిళనాడుకు గూడ్స్ రైళ్ళలో ఆహార ధాన్యాల్ని దొంగతనంగా చేరవేస్తున్న ఒక అంతర్రాష్ట్ర ముఠాను సివిల్ సప్లయిస్ శాఖకుచెందిన నిఘాశాఖ పట్టుకుంది.

11 గూడ్స్ వాగన్లలో దు. 2.5 లక్షల విలువ చేసే 2 398 క్వింటాళ్ళ ఆహార ధాన్యాల్ని తమిళనాడ్‌లోని వివిధప్రాంతాలకు చేరవేసుండగా స్వాధీనం చేసుకొనడం జరిగిందని నిఘాశాఖ పోలీసు సూపరింటెండెంటు శ్రీ జి. గురునారాయణ నేడు పత్రికావిలేకర్లకు తెలియజేశారు. ఈ సందర్భంగా 12 మంది వ్యక్తులు అరెస్టయ్యారు.

బంజరు పంపకం కమిటీల ప్రహసనం

ఆర్మూరు హరిజనసంఘ సభలో డాక్టర్ గౌడ్ విమర్శ

హైదరాబాదు, అక్టోబరు 27

భూమిలేని పేదలకు బంజరు భూముల పంపకం నిమిత్తం నెలకొల్పి తలపెట్టిన బంజరు పంపకం కమిటీలు పార్టుమినహా మరేమీకాదని నిజామాబాదు జిల్లా ఆర్మూరులో 83 గ్రామాలకు చెందిన 700 మంది ప్రతినిధులు హాజరైన హరిజన్స్ అసోసియేషన్ సమావేశంలో డాక్టర్ రాజబహదూర్ గౌడ్ ప్రసంగిస్తూ స్పష్టం చేశారు.

గ్రామీణ ప్రభుత్వం ఏర్పాటు చేయతలపెట్టిన పై కమిటీలకు ఒక్కసర్పంచ్ నాయకత్వం వహిస్తారనీ, కార్యదర్శిగా రిజిస్ట్రేషన్ ఇన్‌స్పెక్టరును నియమించి, హరిజనసభ్యులతో సహా అర్థికంగా వెనుకబడిన తరగతికి చెందిన వారిని సభ్యులుగా నియమిస్తారని గౌడ్ స్పష్టపరచారు. పై కమిటీలో రైతుసంఘాన్నుండి వ్యవసాయ కార్మిక సంఘాన్నుండి కనీసం ఒక్కొక్క ప్రతినిధిని చేర్చుకోవాలని చెప్పారు.

ఆర్మూరు తాలూకా హరిజన్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ రాజారాం సమావేశానికి అధ్యక్షత వహించారు. ఒక వారం రోజులలోనే బంజరుభూముల పంపిణీ ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ సత్యాగ్రహం, దళాల వారీ విరసదీక్ష ప్రారంభించాలని సమావేశం నిర్ణయించింది. తాము ప్రారంభించిన తలపెట్టిన కార్యాచరణ ఏ రూపంలో వుండేదీ శ్రీ హెచ్. సభానందం, అధ్యక్షులు, రాజారాంలు వివరించారు. "భూమి లేని పేద రైతుల సంఘం" అనేపేరుతో ఒక కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో సంతతో నిమిత్తం లేకుండా భూమిలేని పేదలను అందరినీ చేర్చుకుంటుంది.

రోజువారీకార్మికులకు సంక్షేమ చట్టం

తీసుకువస్తానని మంత్రి హామీ

రాజమండ్రి, అక్టోబరు 27

"ఏ రోజుకారోజు లభించే కూలిపైననే జీవిస్తూ నిరాధారంగా మగ్గిస్తున్న కార్మికులకు షాపుకార్డు లిచ్చే కూలో ప్రతి రూపాయికి అణావంతున కార్మిక సంక్షేమ నిధి ఏర్పాటు చేసేందుకై ప్రభుత్వం చట్టాన్ని తీసుకురావాలని కార్మిక శాఖ మంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు యిక్కడకి వచ్చిన సందర్భంలో శాసనసభ్యులు శ్రీ ప్రభాకర చౌదరి జిల్లా లేబర్ యూనియన్ తరపున సమర్పించిన మెమోరాండంలో విజ్ఞప్తి చేశారు.

పై విజ్ఞప్తి మేరకు చట్టం తీసుకురావడానికి మంత్రి సుముఖత వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా అల్యూమినియం కార్మికసంఘం తరపున, రిక్షా డ్రైవర్ల యూనియన్ తరపున, బస్సు కార్మికసంఘం తరపున కూడా మంత్రికి మెమోరాండాలు యిచ్చారు.

రిక్షా డ్రైవర్లకే లైసెన్సులు యివ్వాలని, అప్పులు మంజూరు చెయ్యాలనీ రిక్షా డ్రైవర్ల యూనియన్ - యిచ్చిన మెమోరాండంలో విజ్ఞప్తి చేశారు.

ప్రజా సేవాదళ్, వయోజన స్కూలు పైనా నిఘా?

భీమవరం, అక్టోబరు 27

భీమవరంతాలూకా ఆకివీడు గ్రామంలో ప్రజాసేవాదళ్ వయోజన పాఠశాలపై పోలీసువర్గాలు నిఘాపుంచి జెరగింపులకు పూనుకొన్నారు.

ప్రతిరోజు పాఠశాలకు ఎందరు హాజరవుతున్నారు? ఏమేమి నేర్చుకొంటున్నారు? అంటూ యువ ప్రశ్నలు వేస్తూ, పాఠశాల నడవకుండా అంతరాయం కలిగిస్తున్నారు.

ప్రజా సేవాదళ్ వాలంటీర్లను క్లాసులకు రాకుండా బెదిరిస్తున్నారు.

ఆకివీడులో పోలీసులే మోసాలకు తయారుకాగా, అధికారులు పట్టుకొని వారిని సస్పెండ్ చేసినవిషయం విశాలాంధ్ర పాఠకులకు విదితమే.

(వి.వి)

4 నెలలుగా జీతాలు రాని విశాఖ జిల్లా ఎయిడెడ్ టీచర్లు

చోడవరం, అక్టోబరు 27

విశాఖ జిల్లాకు చెందిన ఎయిడెడ్ పాఠశాలకు గత నాల్గు మాసాలుగా గ్రాంట్లు విడుదల చేయనందున ఉపాధ్యాయులు జీతాలు రాక అనేక యిబ్బందులకు గురవుతున్నారు.

గత రెండు సంవత్సరాలుగా అస్తవ్యస్తగా 3, 4 మాసాల కొకసారి జీతాలు పొందుచూ ఉపాధ్యాయులు అతిదయనీయ పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నారు. నెలంతా పడిన జీతాలు అందక నస్తులతో ఆకలి మరణాలు సంభవించే ప్రమాదం ఏర్పడింది.

ఈ పరిస్థితి ఉపాధ్యాయులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తూ, ప్రత్యక్షకార్యాచరణ ద్వారా కాక సత్వరితాలు సాధించవలసిన అభిప్రాయం బలపడుతూంది.

కనుక ప్రభుత్వం వెంటనే ఈ పాఠశాలలకు గ్రాంట్లు విడుదలచేసి, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు జీతాలు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ జయంతి రామలక్ష్మణమూర్తి, శ్రీ జి. సింహాద్రుడు విజ్ఞప్తి చేస్తున్నారు.

రాజమండ్రి వార్తలు

మెడికల్ ఎంప్లాయీస్ సంఘ కార్యవర్గం

రాజమండ్రి, అక్టోబరు 27

ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాజమండ్రి బ్రాంచి సర్వసభ్య సమావేశం యీ నెల 22 న జరిగింది. యీ క్రింది వారిని అనీల బేరర్లుగా ఎన్నుకున్నారు. బ్రాంచి అధ్యక్షులు శ్రీ జి. సత్యనారాయణ సమావేశానికి అధ్యక్షత వహించారు.

అధ్యక్షులుగా శ్రీ గద్దె సత్యనారాయణ, కార్యదర్శిగా శ్రీ ముత్యాల సెంటయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ కె. సింహాచలం, సహాయ కార్యదర్శిగా శ్రీ ఎస్. వీరన్న, కోశాధికారిగా శ్రీ వి. సింహాచలం, శ్రీమతులు కె. సరోజిని, వి. లక్ష్మి, వి. వెంకాయమ్మ, శ్రీ వి. లాల్, శ్రీ డి. రాజా సభ్యులుగా ఎన్నికయ్యారు.

సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించారు. (ఎ. పి.)

ప్రభుత్వ కళాశాలలో అఖిలపక్ష సమావేశం

ఈ నెల 15 వ తేదీన స్థానిక ప్రభుత్వ కళాశాలలో "విద్యార్థులు కత్తులతో పొడుచుకొన్న దుర్ఘటనసంబంధంగా విద్యార్థులమధ్య పరస్పర సుహృద్భావం కలుగచేసి, భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకునే ఉద్దేశంతో ప్రభుత్వ కళాశాలలో శ్రీ క్రొవ్విడి లింగరాజు అధ్యక్షతన కాలేజీ నిర్వహించింది. విద్యార్థుల ప్రతినిధులు, విద్యార్థుల తండ్రులు, పురప్రముఖులతో ఒక సమావేశం జరిగింది.

కాసన సభ్యులు శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి ప్రసంగిస్తూ కాలేజీలో జరిగిన దుర్ఘటనను ప్రస్తావిస్తూ సంఘంలో విద్యార్థులు నేరంచేస్తే వారు, అజ్ఞానంతో, అమాయకతతో చేశారని విచారించి క్షమించి, సరిదిద్దగలిగిన సావకాశం వుంది. ఈ సావకాశాన్ని విద్యార్థులు దుర్వినియోగం చేయకూడదు అన్నారు.

అధ్యక్షులు శ్రీ పోతుకూచి సూర్యనారాయణ ఈ నాడు ఏర్పడిన ప్రశాంత పరిస్థితిని విద్యార్థులు దుర్వినియోగ పరచి రాజమండ్రి ప్రజలు మరోసారి తలలు వంచుకునేలా చేయరాదన్నారు.

శ్రీ క్రొవ్విడి లింగరాజు రోడ్డురోమియోలలో విద్యార్థులూ వున్నారు. పైవారూ వున్నారు. అలాటి వారిని విద్యార్థులు అదుపులో వుంచడానికి ముందుకురావాలి. తమ బిడ్డ పంచివాడు ఇట్లుంటా చెడ్డవారనే అభిప్రాయాన్ని తల్లిదండ్రులు మార్చుకోవాలి అన్నారు.

శ్రీయుతులు సి. హెచ్. వెంకటేశ్వర శర్మ, పోతుల వీరభద్రరావు, కాలేజీ లెక్చరర్ శ్రీ సూరంపూడి భాస్కరరావు, విద్యార్థులు సి. కామేశ్వరరావు, రొక్కం [illegible] సూచనలు చేశారు.

విద్యార్థుల బిడ్డలు కాలేజీలో జరిగిన ఘటనకు విచారం వెలిబుచ్చుతూ ఇక అలాటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు వహించగలమన్నారు.

అనంతరం శ్రీ క్రొవ్విడి లింగరాజు అధ్యక్షులు, కాసనసభ్యులు శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి బత్తిన సుబ్బారావు ప్రిన్సిపాల్ శ్రీ హనిబిల్లా, మరో 18 మంది లెక్చరర్లు, విద్యార్థి ప్రతినిధులు తదితరులతో ఒక కమిటీని ఎన్నుకున్నారు.

పద్మశాలి సంఘ కార్యవర్గ సమావేశం

రాజమండ్రి పద్మశాలి సంఘ కార్యవర్గ సమావేశం ఈనెల 18 వ తేదీన శ్రీరామణం అధ్యక్షతన జరిగింది.

పద్మశాలిపేట విద్యార్థులకు యీ సంఘం తరపున ఆర్థిక సహాయంచేయుటకు తగిన విద్యార్థులను ఎన్నికచేసేందుకై పెద్దలతో సంప్రదించుటకు, మిడిల్‌స్కూలు వరకు గల పద్మశాలి విద్యార్థులకు రాత్రి పాఠశాల నడుపుటకు తగిన వసతుల్లాలు చేయుటకు అధ్యక్ష, కార్యదర్శులకు అధికారమిస్తూ తీర్మానించారు.

'నవ్వులు - పువ్వులు' సప్లిమెంటు ఆవిష్కరణ

"నవ్వులు-పువ్వులు" వారి న్యూస్ సప్లిమెంటు పత్రికను అప్పరహోటలులో శతవృద్ధులు, పాత్రికేయులు శ్రీ పాలకోడేటి సూర్యప్రకాశరావు అధ్యక్షతను ఈ నెల 20 న జరిగిన పత్రికా విలేకరులు, స్థానిక పత్రికాధిపతులు సమావేశంలో మెయిల్ పత్రికా విలేకరి శ్రీ మద్దూరి హనుమంతరావు ఆవిష్కరించారు.

యు. ఎన్. ఐ. హైదరాబాదు విలేకరి శ్రీ కపిల పార్థసారథిని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. శ్రీయుతులు మంచిరాజు చంద్రశేఖరం, ఆర్. బి. పెండ్యాల, డి. ఎస్. ఆర్. ఆంజనేయులు, వరదా బ్రహ్మానందం తదితరులు మాట్లాడారు.

మద్దూరి హనుమంతరావు షష్టిపూర్తి ఉత్సవం

మెయిల్ పత్రికా విలేకరి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీ మద్దూరి హనుమంతరావు షష్టిపూర్తి ఉత్సవం ఉత్సవకమిటీ ఆధ్వర్యాన ఈనెల 22న దా॥ కల్నల్ డి. ఎస్. రాజు అధ్యక్షతను మునిసిపల్ కౌన్సిల్ హాలులో జరిగింది.

ఉత్సవ కమిటీ అధ్యక్షులు శ్రీ పోతుం వీరభద్రరావు శ్రీ హనుమంతరావును ఎరి దుయం చేసి, సన్మానపత్రం సమర్పించారు.

తూర్పు గోదావరిజిల్లా కలెక్టర్ శ్రీ యల్. మాలకొండయ్య శుభాకాంక్ష లందజేసి ఫెలిఫేర్ ఫండు నుండి ప్రెస్‌క్లబ్‌కి రు. 116/- లు ఇచ్చారు.

పి. టి. ఐ. విలేకరి శ్రీ వత్తి శేషాద్రి శుభనందేశాలను తదితరులు తదితరులు ప్రసంగించారు.

శ్రీయుతులు క్రొవ్విడి లింగరాజు, డా॥ తోలేటి కనకరాజు తదితరులు ప్రసంగించారు.

సబర్బన్ రైలు నిలిపివేత

తెలంగాణా విద్యార్థులచే

హైదరాబాదు, అక్టోబరు 25

బొలారం బజారు - అల్వార్ స్టేషను మధ్య నెం. 15 సబర్బన్ రైలుపై కొందరు విద్యార్థులు, తమకుదురు రాళ్ళుపేసారని, దాని వాళ్ళుంపైపులను తెంచివేసి నిలిపివేసినట్లు దక్షిణమధ్య రైల్వే అధికారులు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. వారు బొలారం బజారులోకి కూడా రాళ్ళు విసిరారు.

ఆ ప్రాంతంలో గస్తీ తిర్యుల నిమిత్తం సిటీపోలీసులు రైల్వేపోలీసులతో సంప్రదిస్తున్నారు.

రైళ్ల రాకపోకల పునరుద్ధరణ

విజయవాడ - బిట్రగుంటలమధ్య

హైదరాబాదు అక్టోబరు 27

నిన్న రాత్రి దక్షిణ మధ్య రైల్వే విజయవాడ-బిట్రగుంట సెక్షన్‌లో నిషిద్ధులు-అప్రకట్ల స్టేషన్ల మధ్య హౌరా-మద్రాసు మెయిల్‌కు చెంది పట్టాతప్పి పోయిన నెం. 3 కోచ్‌ని దాగుచేయడంతో తిరిగి రాకపోకలు పునరుద్ధరింపబడ్డాయి.

"మఖ్దూం గూడ" నామకరణం

ఉట్నూరు తాలూకాలోని ఒక గ్రామానికి

హైదరాబాదు, అక్టోబరు 27

ఉట్నూరు తాలూకాలోని ఒక గ్రామానికి చెందిన ప్రజలు విజయ దశమి నాడు సమావేశమై అరుణ వతాకాన్ని ఆవిష్కరించినారు. ఆ దేశ సందర్భంగా తమ గ్రామానికి శ్రీ॥ శ్రీ॥ మఖ్దూం స్మృతిరిత్యాంగా 'మఖ్దూం గూడ' అని నామకరణం చేసుకున్నారు. జిల్లాపార్టీ నాయకులు శ్రీ వహీద్ ఏతాకావిష్కరణ చేశారు.

రామచంద్రపురం బస్ స్టాండ్‌లో షెడ్డును నిర్మించాలి

పట్టణ కమ్యూనిస్టు సమితి తరపున మంత్రికి విజ్ఞప్తి

రామచంద్రపురం, అక్టోబరు 27

రామచంద్రపురం మెయిన్ రోడ్‌లోని బస్ స్టాండ్‌లో ప్రయాణీకుల సౌకర్యార్థం శాశ్వతరీతిగా ఒకటాకాకు షెడ్డును వెంటనే నిర్మించాలని పట్టణ కమ్యూనిస్టు సమితి డిమాండ్ చేయగా మున్సిపల్ అధికారవర్గం వారు ఆమోదించారు. కానీ యింత వరకు ఎలాంటి చర్యలు తీసుకొనలేదు.

వాగ్దానంచేసి నెలరోజులు పైగా గడిచినా యింకనూ షెడ్, యూరినల్స్ నిర్మించే ఏర్పాట్లు చేసినట్లు కానరాదు.

ప్రయాణీకులు నిలుచునేందుకు పైకప్పేదైనా లేక అనేక యాతనలకు గురవుతున్నారు.

ఈ విషయమై యిటీవల మరోసారి పట్టణ కమ్యూనిస్టు సమితి హెచ్చరించడం కూడా జరిగింది.

వీరివిజ్ఞప్తిస్వభావాన్ని గమనించి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు గ్రామంలో సంతకాలు సేకరించి గత నెల 15 వ తేదీన మున్సిపల్ శాఖామంత్రికి పంపడం జరిగింది.

కనుక వెంటనే షెడ్‌ను నిర్మించేలా ఉత్తర్వులు జారీ చేయాలని పట్టణ కమ్యూనిస్టు సమితి తరపున శ్రీయుతులు ఉంగాని సత్యనారాయణ మూర్తి, ఆనంతాళ్ళపల్లి వెంకటేశ్వరరావు, విజ్ఞప్తి చేస్తున్నారు.

హరిజనులపై అత్యాచారాలు

ఉన్నతాధికార విచారణ సంఘం ఏర్పాటును శ్రీ సంజీవయ్య డిమాండ్

జలంధర్, అక్టోబర్ 26

దేశంలో హరిజనులపై జరుగుతున్న తీవ్ర అత్యాచారాలపై విచారణ జరిపేందుకు, నివారణ చర్యలు సూచించేందుకు సుప్రీంకోర్టున్యాయమూర్తితో ఒక ఉన్నతాధికార విచారణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య నేడు ఇక్కడ డిమాండ్ చేశారు.

దీనికుసంబంధించి జూన్నాయులు హరిజనులపై సాగిస్తున్న హత్యాకాండను తీవ్రంగా విమర్శిస్తూ, హరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం సరైన విధంగా రక్షణ కల్పించడంలేదని తాను భావిస్తున్నానని అన్నారు.

దేశంలో ఏదో ఒకమూల హరిజనులను గాయపర్చడమో, అవమానించడమో జరుగుతూందని రాజ్యాంగబద్ధమైన హామీలు నిరుపయోగమయిపోతున్నాయని అన్నారు.

శ్రీ సంజీవయ్య జలంధర్‌జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ పై విధంగా తెలియజేశారు.

భూమిలేనివారికి ముఖ్యంగా హరిజనులకు భూమి పంపిణీచేయడానికి మిగులుభూమిని సంపాదించడానికి ఒకేరకమైన వ్యవసాయ కౌసనాలు చేయాలని శ్రీ సంజీవయ్య డిమాండ్ చేశారు.

కాంగ్రెసు పంథ జరుపు బాధ్యతలను తాను స్వీకరించాలని నాయకులు భావిస్తే తాను ఆ బాధ్యతలను స్వీకరించడానికి సిద్ధంగా వున్నానని శ్రీ సంజీవయ్య పేర్కొన్నారు.

మూతన కాంగ్రెసు అధ్యక్ష పదవికి తన పేరు వినవస్తూందన్న వార్తలపై శ్రీ సంజీవయ్య వ్యాఖ్యానిస్తూ పై విధంగా అన్నారు.

కేరళ గురించి సకాలంలో కమ్యూనిస్టు పార్టీ హెచ్చరిక

[4 వ పేజీ తరువాయి]

పెట్టాను. కాని వాస్తవం ఏమిటి?

సమన్వయ సంఘంపట్ల అపసవ్య వైఖరి

కొందరు మంత్రులపై సమన్వయ కమిటీ సమావేశంలోను, అటు పిమ్మట కాసనసభ చేతక్రైన అనీతి ఆరోపణలు వచ్చాయి. అందుపై సమన్వయ సంఘంచే ఇందుకు ముఖ్యమంత్రితోసహా ఒక సబ్‌కమిటీ నియమించబడింది. ఈ సబ్‌కమిటీ జేసిన ఏకగ్రీవ ప్రతిపాదనల మేరకే "పబ్లిక్ మెన్ (ఎంక్వయిరీస్) బిల్లు" రూపొందించబడింది. విచిత్రమేమంటే ఈ బిల్లు మూలఉద్దేశ్యాలను యించుమించు నిర్వీర్యంచేసే కొన్ని సవరణలను బహిరంగంగానే మార్క్సిస్టుపార్టీ చేసింది. ఈ బిల్లు అమలులోకి వచ్చేలోగానే కొందరు మంత్రులపై అంతకుముందే వచ్చిన అనీతి ఆరోపణలను ఒక తాత్కాలిక విచారణ సంఘంద్వారా దర్యాప్తు జరిపించాలని సమన్వయ సంఘంలో ఒక ప్రతిపాదన చేయబడింది. ఇటువంటి తాత్కాలిక సంఘ ఏర్పాటును ఇతరులందరూ అంగీకరించారు కాని మార్క్సిస్టుపార్టీ అంగీకరించలేదు పైపెచ్చు ఈవిషయాన్ని ముఖ్యమంత్రికివదిలి పెట్టాలని, మంత్రులపై వచ్చిన ఆరోపణలను ప్రాథమికవిచారణకుపోలీసు లేదీ అయిన విధ్వంసానికి వదలాలని సద్బుద్ధి సాగాలు.

కేరళ ఐక్యసంఘటన మంత్రివర్గంలోఉన్నది ఒక్క మార్క్సిస్టు పార్టీయే కాదనీ, అనేక యితర పార్టీలు అందులో కలిసి ఉన్నాయనీ, ప్రాథమిక సాక్ష్యాధారాలను నిష్పక్షపాతంతో పరిశీలించాలన్న విషయంలో భిన్నాభిప్రాయాలున్నవనీ మార్క్సిస్టు పార్టీ గుర్తించటానికి నిరాకరించింది.

మార్క్సిస్టుపార్టీ ప్రదర్శించిన ఈ ధోరణి ఐక్యసంఘటనలోని సజీవ విశ్వాసాన్నిగాని, ప్రజల విశ్వాసాన్నిగాని మూలగొనలేదు వారి ధోరణి ప్రజల సహకారాన్నికూడా పొందే విధంగా లేదు. ఐక్యసంఘటన కార్యక్రమాన్ని అమలు చేయడానికి కూడా మార్క్సిస్టు పార్టీ ధోరణి అడ్డంకుగా తయారైంది.

మంత్రివర్గ నిబంధనావళి ఉల్లంఘన

ఐక్యసంఘటన మంత్రివర్గం సక్రమంగాను, సలక్షణంగాను నడిచేయాలంటే ముఖ్యమంత్రి మొత్తం మంత్రి వర్గంకంతకూ నాయకుడుగా వ్యవహరించాలి మంత్రివర్గంలోని సహచరులు తనపట్ల విశ్వాసం చూపాలని కోరడంతోపాటు వారిపట్ల తాను విశ్వాసం చూపాలి. కాని మార్క్సిస్టుపార్టీకి చెందిన ముఖ్యమంత్రి, మంత్రి వర్గంలోనిమార్క్సిస్టు మంత్రులు దళనాయకుడుగా మాత్రమే వ్యవహరించ సాగారు. చివరకు మంత్రి మండలి నిబంధనావళిని కూడా తమ పార్టీ సంకుచిత ప్రయోజనాల కోసం ఉల్లంఘించడం మొదలుపెట్టారు. మార్క్సిస్టు మంత్రులు క్యాబినెట్ నిబంధనలను తుంగలో తొక్కి నాన్‌మార్క్సిస్టుమంత్రులతో తత్వరుకు భంగం కలిగించుతూ తోక్యానికి దిగుతుంటే ముఖ్యమంత్రి ప్రేక్షకపాత్ర వహించారు. తన్ను ఇదికూడదని, తన్నని చెప్పలేదు. మంత్రివర్గం ఒక సమైక్య సంఘ వ్యవహరించడానికే గాక, దైనందిన పరిపాలనకు కూడా ఇది తీవ్ర అటంకంగా తయారైంది. అధికారంలో ఒకేఒక పార్టీ ఉన్నప్పుడు కూడా ఇటువంటి విధంగా ఒక మంత్రి ఉత్తర్వులో మరొక మంత్రి తోక్యం చేసుకోవడం ఎక్కడాలేదు.

ముఖ్యమంత్రి గనుక నిష్పాక్షికంగా, అన్ని పార్టీల మంత్రులను ఒకేవిధంగా చూసినట్లయితే అనేక చిక్కులను సంపూర్ణంగా నివారించ డానికి వీలయ్యేది. మంత్రివర్గంలోనే అంతర్గతంగా సంఘర్షణలు, ఏర్పడి పరస్పర సహకారం దెబ్బతిని పోయినట్లయితే అందుకు ముఖ్యమంత్రి బాధ్యతను తోసివేయడానికివీలులేదు.

ఐక్యసంఘటన ప్రభుత్వం ఐక్యసంఘటన యిచ్చే సూచనలను బట్టి నడుచవలసి ఉంటుంది. అందుకే అన్ని భాగస్వామ్య పార్టీలతో సమన్వయ సంఘం అనేది ఏర్పడింది కూడా.

కాని విచిత్రమేమంటే ఈ సమన్వయ సంఘానికి ఒక మార్క్సిస్టుసభ్యుడు కన్వీనర్ అయి ఉండటంతో ఈ సమన్వయ సంఘం పని మూలపడి నిరుపయోగమైంది. పనామే కాలు సకాలంలో సరిగా నిర్వహింపకపోవడంతో సమస్యలు పేరుకొనిపోసాగాయి. అనేక ప్రజాసమస్యలు, పరిపాలనకు సంబంధించిన సమస్యలు చిక్కుముడులేకుండా పడిపుండిపోవడం జరిగింది.

మార్క్సిస్టుపార్టీకిఎప్పుడుతోస్తే అప్పుడు సమన్వయసంఘ సమావేశాలు జరుగుతాయి లేకపోతే లేదు. అంతేకాదు సమన్వయ సంఘం ఏకగ్రీవంగా చేసిన నిర్ణయాలనుకూడా ఖాతరు చేయకుండాఉండే స్వేచ్ఛ తమకున్నదని మార్క్సిస్టుపార్టీ ఉద్దేశ్యం.

కాని మంత్రివర్గంలో వచ్చిన విభేదాలను కాని ఐక్యసంఘటన భాగస్వాములమధ్య వచ్చిన విభేదాలనుకాని పరిష్కరించాలంటే అది సమన్వయ సంఘం ద్వారానే జరగాలి.

సమన్వయ సంఘాన్ని, దాని అధికారాన్ని నిర్మూలించి, దాని స్థానంలో తమ ఏకపక్ష అధికారాన్ని ప్రతిష్ఠించడం మార్క్సిస్టుపార్టీ ఉద్దేశ్యంగా కనబడుతూంది. సమన్వయ సంఘం వల్ల మార్క్సిస్టుపార్టీ అవలంబించిన ఈ వైఖరివలన ఐక్యసంఘటనలోని ఇతర భాగస్వాములు సహకారంగానే అనేక ఆరోపణలు చేయవలసివచ్చింది. సమన్వయ సంఘం ఎందుకు ఏర్పడిందో ఆ ఉద్దేశ్యాలను, విధులను అది నిర్వర్తించ నప్పుడు పరస్పర విభేదాలు, సంఘర్షణలు పెరిగిపోవడమేగాని తగ్గడం అంటూ ఉండదు.

మంత్రివర్గానికి అవసరమైన ఐక్యసంఘటన సమిష్టి మార్గదర్శకత్వం లోపించింది

సమన్వయ సంఘానికి గల ఈ విధ్యుక్త కర్తవ్యాన్ని మార్క్సిస్టుపార్టీ ఈ విధంగా

విశాలాంధ్ర

1969 అక్టోబరు 28 మంగళవారం

శ్రీ డాంగే సూచన: సుందరయ్య నిరాకరణ

కేరళలో ఐక్య సంఘటన ప్రభుత్వం పడిపోవటంతో ఏర్పడిన ప్రతిష్ఠంభనపై చర్చించేందుకు కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు పార్టీ నాయకుల మధ్య ప్రత్యక్ష సంప్రదింపులు జరిగాలని భారత కమ్యూనిస్టుపార్టీ ఛైర్మన్ శ్రీ డాంగే చేసిన సూచన చాలా సమయోచితమైంది. ఆ సూచనను మార్క్సిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ సుందరయ్య నిరాకరించడం అత్యంత శోచనీయం.

నంబూద్రిపాద్ మంత్రి వర్గాన్ని ఓడించడంలో తాము ద్రోహం చేశామని ముందుగా కమ్యూనిస్టు నాయకులు ఆత్మ 'ఖండన' చేసుకోవాలంటూ శ్రీ సుందరయ్య షరతు విధించటం ఆ పార్టీ నాయకత్వాన్ని అవహించిన దురహంకారానికి చిహ్నం.

శాసనసభ ఆమోదించిన తీర్మానాన్ని అమలు జరపక, దానినే అవిశ్వాస తీర్మానంగా భావించి, రాజీనామా యిచ్చి, చేజేతులా ఐక్యసంఘటనను విచ్ఛిన్నం చేసిన నంబూద్రిపాద్ చర్యను ఏమనాలి?

ఆ తప్పు అంగీకరిస్తేనే చర్చలు అని డాంగే అనలేదే? ఎందువల్ల? ముందు షరతులు విధించుకొంటే సోదర పార్టీల మధ్య అసలు చర్చలే ప్రారంభం కావుకనక.

ఐక్య సంఘటనను ఇప్పటికైనా కాపాడాలనే శ్రీ డాంగే ఆదుర్దాకు, తమ తప్పును కప్పిపుచ్చుకుని, కమ్యూనిస్టుపార్టీపై కక్ష సాధించాలనే సుందరయ్య వైఖరికిగల తేడాను ప్రజానీకం గుర్తించకపోరు.

కేరళలో ఐక్యసంఘటన ప్రభుత్వం పడిపోవటంతో దేశంలోని అభివృద్ధినిరోధక వర్గాలకు ఎప్పుడూలేనంత ఆనందం కలిగిందనే విషయం పత్రికల్లో వచ్చిన వ్యాఖ్యానాలవల్ల తెలుస్తూనేవుంది.

అవినీతి ఆరోపణలు ఏ ఒక్కరిమీద వచ్చినా, వాటిని తక్షణం పరిశీలించటం, ఆధారాలుంటే తగుచర్యలు తీసుకోవటం ప్రజల శ్రేయస్సునుగాని, సక్రమ పరిపాలననుగాని కోరే ఏ ప్రభుత్వమైనా చేయవలసినపని. తగిన ఆధారాలుండి చేయబడింది లేనిదీ నిర్ణయించుకునేందుకు వివిధ పార్టీల ప్రతినిధులతో గూడిన శాసనసభా కమిటీ నియామకం సరైన మార్గమవుతుంది. క్రమపద్ధతిలో ఈ సమస్య పరిష్కారానికి తగిన బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టి, చట్టం రూపొందించి వుంటే ఈ తీవ్ర పరిణామాలు నివారించబడివుండేవి.

ఈలోగా ఐక్య సంఘటన సమన్వయ కమిటీ చర్చించి, ఆరోపణలకు గురియైన వారి విషయంలో సాక్ష్యాధారాలుంటే, వారిపై తగుచర్య ఆయా పార్టీలే తీసుకోవటంగాని, బాధ్యతల నుండి తొలగించటంగాని చేయవచ్చు.

ఈ పద్ధతి విడిచిపెట్టి తమకుగిట్టనివారిపై విచారణతంతూ, తమ పార్టీ వారికి సంరక్షణ, అనే పాక్షిక వైఖరి మార్క్సిస్టుపార్టీ అవలంబించిన ఫలితంగానే అవాంఛనీయమైన, అప్రతిష్ఠాకరమైన పరిణామాలు సంభవించాయి.

కేరళ పరిణామాల ప్రభావం బెంగాల్‌పై పడదంటూ మొట్టమొదటగా ప్రకటించింది శ్రీ జ్యోతిబాసు. ఆ మరునాడే తానలా అనలేదని ఆయన నిరాకరించాడు. నంబూద్రిపాద్‌తో కలిసి పశ్చిమ బెంగాల్‌లో కమ్యూనిస్టులు ఐక్యసంఘటనను విచ్ఛిన్నం చేస్తున్నారంటూ నిందా ప్రచారం సాగించాడు.

తాజాగా ఐక్యసంఘటనలోని పార్టీలు ఐకమత్యాన్ని పటుత్వం చేయడానికి చేసిన ఏకగ్రీవ తీర్మానంలో మార్క్సిస్టు పార్టీ కూడా భాగస్వామిగా ఉంది. ఇంతటితో మార్క్సిస్టు పార్టీ బెంగాల్‌శాఖవారి ఊగిసలాట అంతమైనట్లేనని ఆశించుతున్నాము.

కేరళ ఘటనలవలన కలిగిన తాత్కాలిక ఆవేశాలకు లోనుగాక పశ్చిమ బెంగాల్ మార్క్సిస్టు నాయకులు ఐక్యసంఘటన తీర్మానాన్ని చిత్తశుద్ధితో అమలు జరపాలని, కోరుతున్నాము.

అలా జరిగితే, బెంగాల్ ఐక్యసంఘటన బలహీనపడవలసిన అవసరంలేనేలేదు, పైగా మరింత బలపడుతుంది.

వినుకొండ పంచాయితీ అధికార్ల అవినీతిచర్యలు

వినుకొండ, అక్టోబరు 26

వినుకొండ పంచాయితీ కార్మికుల బకాయి వేతనాల చెల్లింపు సందర్భంగా, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, శానిటరీ ఇన్‌స్పెక్టరు ప్రతి కార్మికుని వద్ద నుండి రు. 20/- చొప్పున మొత్తం 27 మందివద్ద నుండి రు. 540/- అక్రమంగా వసూలు చేశారు.

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ యీ సందర్భంగా జిల్లా పంచాయితీ అధికారికి ఫిర్యాదు చేసింది. కార్మికులను ఏదో సాకుతో తప్పించి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు తెదిరిస్తున్నాడు. యీ పెద్ద మనిషి ప్రదేశ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కూడా. వెంటనే యితనిపై చర్య తీసుకోవలసిందిగా కార్మికులు కోరుతున్నారు.

(వి. వి.)

కేంద్ర సంక్షేమ కమిటీ ఆధ్వర్యాన విశాఖ వివేకానంద హాలులో ఈ నెల 25 న శ్రీకాకుళం సుకుమార్ ఆర్కెస్ట్రా వారు అరిత సంగీత కచేరి జరిపారు.

మత సామరస్యానికై గ్రామీణ ప్రాంతాల్లో బాద్షాఖాన్ యాత్ర

అహమ్మదాబాద్, అక్టోబర్ 26

అహమ్మదాబాద్‌లో విరిగ వర్గాల మధ్య మత సామరస్యం తిరిగి నెలకొల్పడానికి 11 రోజులుగా జేస్తున్న ప్రయత్నంలో భాగంగా బాద్షాఖాన్ నేడు అహమ్మదాబాద్ పరిసర ప్రాంతాలలో పర్యటించారు.

కలోల్ గ్రామంలో 15 వేల మంది హాజరయిన ఒక బహిరంగసభ నుద్దేశించి బాద్షాఖాన్ ప్రసంగించారు. కొంతమంది స్వార్థపరులు తమ ప్రయోజనాలకోసం మతాల్ని ఉపయోగించుకుంటున్నారని, వారివల్ల ప్రజలు జాగరూకత వహించాలని హెచ్చరించారు.

బాద్షాఖాన్ రేపు కూడా గ్రామీణ ప్రాంతాలలో పర్యటన కొనసాగిస్తారు.

కేరళ ఐక్యసంఘటన విధ్వంసానికి దారితీసిన

మార్క్సిస్టుపార్టీ హానికరమైన వైఖరి

అప్రతిష్ఠపాలైన కాంగ్రెసు పాలనకు ప్రత్యామ్నాయ, ప్రజాస్వామ్య పాలనగా కేరళ, బెంగాల్ ఐక్య సంఘటన పాలనలను దేశప్రజలు చూస్తున్నారు. వారి ఆశలకు, ఆశయాలకు చిహ్నంగా భావించుకొంటున్నారు.

కేరళలో యిప్పుడు ఏర్పడిన పరిణామం, విధ్వంసకర ధోరణులను ఇప్పటికిప్పుడే అరికట్టని పరిస్థితుల్లో కేరళ ఐక్యసంఘటన ప్రభుత్వం విచ్ఛిన్నమైపోయే ప్రమాదం ఉంది. ఇదేకనుక జరిగితే కేరళ ప్రజలకే గాదు దేశంలోని సామాన్య ప్రజానీకాని కిది విషాదకరమైన ఆహారం అవుతుంది.

కేరళలో నేడు ఏర్పడిన క్లిష్ట పరిస్థితులను అధిగమించడానికి విశిష్టదర్శనాలు తీసుకోవడం ఐక్య సంఘటన మధ్య పరస్పర విశ్వాసాన్ని పునరుద్ధరించడం అవసరం. కేరళ ప్రజలపట్ల విశ్వాసం ఉంచితే ఇటువంటి క్లిష్ట సమస్యల పరిష్కారం అసాధ్యంకాదు.

ప్రస్తుత సంక్షోభానికి కారణాలు ఏమిటి?

కేరళలో ఐక్యసంఘటన ప్రభుత్వం ఏర్పడిందీ అంటే అది ఏ ఒక్క పార్టీ సృష్టి కాదు. కనీస కార్యక్రమంపట్ల అవిమానంతో ఐక్యసంఘటనలోని అన్ని పార్టీలపట్ల అభిమానంతో కేరళ ప్రజానీకం ఈ ప్రభుత్వాన్ని అధికారంలో ప్రవేశపెట్టింది అందుచే ఐక్యసంఘటన ప్రభుత్వం విజయం పొందాలంటే ఈ సంఘటనలోని రాజకీయపార్టీలమధ్య ఐక్యతను, ప్రజలకు చేసిన ఎన్నికల వాగ్దానాలను ఒక క్షణం కూడా మరిచిపోకూడదు.

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం ఈ రెండు ప్రధానాంశాలను మరచిపోవడమే నేటి సంక్షోభానికి కారణం; మార్క్సిస్టుపార్టీ అవలంబిస్తున్న పాక్షిక ధోరణి. ఒంటెత్తు ధోరణి యిందుకు కారణం అన్నిపార్టీలలోకి పెద్దపార్టీగా, ఐక్యసంఘటన మధ్యసమైక్యతను కాపాడడంలో పెంపొందించడంలో ఎక్కువ అతురతను మార్క్సిస్టుపార్టీ చూపించాలి కాని తద్విరుద్ధంగా ఈ పార్టీ ప్రవర్తించింది.

పెద్దరికం మనస్తత్వం

తన బలాన్ని, తన స్థానాన్ని ఐక్య సంఘటనను బలపరచేందుకు బదులు ఇతర భాగస్తులను గదమాయించడానికి, బెదిరించడానికి కూడా మార్క్సిస్టు పార్టీ పూనుకొంది. ఏదో తన దయాదర్శంవల్ల ఇతర పార్టీలు ప్రభుత్వంలో ఉన్నట్టు ప్రవర్తించడ సాగింది. పెత్తందారీ ధోరణి. నిరాధారమైన అరోపణలు. నిరంతర జోక్యం, అధికార గర్వంతో కూడిన ఆజ్ఞలు ఇవన్నీ ఐక్య సంఘటన భాగస్తుల పట్ల విరక్తి కృత్యాలు సమస్యలు

ఏనుగు గొనం, సౌహార్ద సంబంధాలతో కనీస కార్యక్రమం అమలుకు చిన్న, పెద్ద భాగస్తులందరు కలిసి కట్టుగా తీసుకొని పోవడం ఐక్య సంఘటన ప్రభుత్వ విజయానికి మూలం. కాని ఈ విషయంలో కనీస విధానం, ప్రమాణాలను మార్క్సిస్టు పార్టీ త్రోసి రాజన్నది

మార్క్సిస్టు పార్టీ ప్రజలకు వాగ్దానం చేసిన కనీస కార్యక్రమాన్ని అమలు జేయడానికి బదులు తద్విరుద్ధంగా ప్రవర్తించడ సాగింది.

పోలీసు, రెవెన్యూ సాధారణ పరిపాలన రంగాలను తమ ఆధీనంలో పెట్టుకొని ఈ అధికారాల ద్వారా, ప్రజాక్షేమానికి విరుద్ధమైన విధంగా తమ సంకుచిత ప్రయోజనాలను నెరవేర్చుకోడానికి మొదలు పెట్టింది దానితో పరిపాలనా యంత్రాంగం దిగజారిపోవడమే గాక అనేక అత్యవసర చట్టాలను అమలుచేయడానికి తీవ్ర నిరోధకంగా ఇరిగియాయింది. అందుతోబాటు. పరిపాలనలో అవినీతి, లంచగొండితనం అభివృద్ధి పాతాలకు ఇది దారితీసింది.

తమ సంకుచిత ప్రయోజనాలను నెరవేర్చుకోవడం కమ్యూనిస్టుపార్టీపైన ఇతర పార్టీలపైన ఎడతెగని దాడి. ఇందుతోనే మార్క్సిస్టు మంత్రులు పనిబడి ఉండటంతో, ప్రజా సమస్యలపై తగువృష్టి పెట్టడా వికిగాని, కనీస కార్యక్రమం అమలుజరుగని వారికి తగిన వ్యవధి లేకపోయింది.

ఐక్య సంఘటనలోని అన్నిపక్షాల ప్రాతినిధ్యం కల భూ కమిటీలద్వారా భూమిని పంచాలన్న సమన్వయసంఘటన నిర్ణయాన్ని మార్క్సిస్టుపార్టి ఉల్లంఘించింది.

ఆహారధాన్యాల టోకు వర్తకాన్ని భారత ఆహార కార్పొరేషనుకు అప్పగించాలన్న నిర్ణయాన్ని అమలు జరుపకుండా వాయిదాలపై వాయిదాలు వేసింది.

ట్రేడ్ యూనియన్ల గుర్తింపు, పంచాయతీరాజ్ తదితర చట్టాలను చేయడంలో కూడా అంతులేని జాప్యం చేయడం జరుగుతూంది.

కల్లుగీత కంట్రాక్టర్లు అరాచకాల వర్తకులు తదితర స్వార్థపరదళాలపట్ల మార్క్సిస్టు మంత్రులు ఒకరకమైన సమరాలం ప్రదర్శించడం మొదలు పెట్టారు. అనేక ప్రత్యేక సదుపాయాలు వారికి యివ్వడం మొదలుపెట్టారు. అంతేకాదు వ్యవసాయోత్పత్తి పెంచడానికి. ఎదుర్కొన్న రంగంలో ఎర్రిక్రమాలను సమ్మతంతంగా పనిచేయించడానికి కమ్యూనిస్టు పార్టీ తీసుకున్న చర్యలను అటకాయించడం మొదలు పెట్టారు.

ఇక అవినీతి లంచగొండితనం ఎంత విపరీతంగా సాగిందంటే దీని గురించి ప్రజలు విసిగిపోవడం మొదలు పెట్టారు.

ఈ అవాంఛనీయ పరిణామాలను గుర్తించి, తన్నివారణకు తగు చర్యలు తీసుకోడానికి బదులు, తమ్ము యిరుకునో పెట్టడానికి కమ్యూనిస్టులు లేవిపోని గొడవ చేస్తున్నారని (అవినీతి, లంచగొండి తనాల గురించి) మార్క్సిస్టులు దూషించడం మొదలు

[మిగతా 3 వ పేజీలో]

గుంటూరు వార్తలు

ఇళ్ళస్థలాల అక్రమణకు కార్యక్రమం

గుంటూరు, అక్టోబరు 27

శ్రీ ఆర్. యల్. న. సింహారావు అధ్యక్షతను ఇటీవల జరిగిన పట్టణ కమ్యూనిస్టు సమితి సమావేశంలో పట్టణంలో మాన్యం దర్గా టూ ములలోనూ రోడ్డు మార్జిన్లపై నివసిస్తున్నటువంటి పేదలను, అట్టే గిరిజన, హరిజన కుటుంబాల ఇళ్ళస్థలాలుగా మార్చుటకు అవసరమైన అక్రమణ కార్యక్రమాన్ని రూపొందించారు.

అట్టే రాష్ట్రవ్యాపితంగా కొనసాగుతున్న బంజరు భూముల అక్రమణ కార్యక్రమానికి సంపీభావాన్ని ప్రకటిస్తూ 27 వ తేదీన కలెక్టరు కార్యాలయముందు సత్యాగ్రహాన్ని కొనసాగించుటకు కూడా కార్యక్రమాన్ని రూపొందించారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించుటకు శ్రీయుతులు జి. వి. కృష్ణారావు, వి. కోటేశ్వరరావులు కార్యదర్శులుగా ఐక్య కార్యాచరణ సమితి ఏర్పడి పని చేస్తున్నది.

గుంటూరు రోడ్ల అధ్వాన్న స్థితి

గుంటూరు రోడ్లు రోజు రోజుకు అతి అధ్వాన్న స్థితిలో వల్లెటూళ్ళల్లోని మట్టిరోడ్లను స్ఫురణకు తెస్తున్నాయి.

పట్టణంలోనిరోడ్ల దుస్థితి ఇటీవల మూడు రోజులు ఎడతెగక కుండపోతగా కురిసిన వర్షంతో మరింత నగ్నంగా బయటపడింది. అనేక పేటల్లో ప్రజలు నడవాలంటే నీళ్ళల్లో ఈదులాడవలసి వస్తున్నది.

18 వతేదీ రాత్రి నాట్ సెంటర్లో సామానులో నిండివున్న లారీ వస్తూ రోడ్డుగుండీలో ఇరుక్కొని బోల్తా పడింది. అనేక చోట్ల రోడ్ల మరమ్మతులను మున్సిపల్ అధికారుల్లు డబ్బు వెచ్చించి మరమ్మతులను నంకల్పిస్తున్నారు. కాని అధికారపార్టీలోని కొందరు కాంట్రాక్టర్లతో కంట్రాక్టర్ల లావాదేవీలు వున్నందున కంట్రాక్టర్లు ఆ కాంట్రాక్టర్లకు ముడుపులు సమర్పించుకొని రోడ్ల మరమ్మతులలో నాణ్యతలేని డబ్బురాబట్టుకుంటూ రోడ్ల మరమ్మతు సరిగ్గా నిర్వహించుటలేదని ప్రజలు తీవ్రంగా విమర్శించుతున్నారు.

కొత్తపేట శివాలయంలో రౌడీల దురంతాలు

దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంలో కొత్తపేట శివాలయంలో 20 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు దేవాలయం సమీపంలో వుంటున్న తమిళ కార్మిక స్త్రీ ఒకరు మంచినీళ్ళ కొరకు దేవాలయంలోనికి వచ్చింది. దేవాలయం సమీపంలో దొంగసారా డిపోకు సంబంధించిన వ్యక్తి అనే రౌడీ దేవాలయపు తలుపులువేసి నోట్లో గుడ్డలుతుక్కి అభాగ్య కార్మికస్త్రీని క్రింద పడవేసి ప్రక్కకు ఈడ్చుకొనిపోయి బలవంతాన చెరిచి పారిపోయారు. అట్టే రాత్రి 7 గంటలకు గుడిలోనికి వచ్చిన కొత్తపల్లివాడ అను 14 సంవత్సరాల బాలిక సవరను బంగారు జడకుప్పెలను కత్తిరించుకపోయారు.

కొన్నాళ్ళక్రితం గుడిలోని రెండు ఇత్తడి గంటలు, రోడ్లుగోడ్డు శకగోపురం ఎదిని మిది తులాల విలువగల వెండివడ్డాణం దొంగిలించి ఎత్తుకపోయారు.

నిత్యమూ ఈ దేవాలయంలో మరుసటి పదిమంది పరిసర ప్రాంతాల రౌడీల చీల్లపేక ఆడటం, గుడికి వచ్చిపోయే స్త్రీలను బెదరించడం నిత్యకృత్యమై పోయింది. రాత్రి 10 గంటల తర్వాత ఒంటరిగా వచ్చే స్త్రీలను హింసించడం, అసభ్యంగా ప్రవర్తించడం, ఈ రౌడీ మూకలకు అనవాయితీ అయ్యింది.

ఇంతేకాక పోలాలు అరుగుతున్నా, రసూల్ పేట పోలీసులు మాత్రం యీ రౌడీ మూకలను అదుపుచేయుటకు ప్రయత్నించకపోవటం ఆశ్చర్యకరంగా వున్నది. రాత్రుళ్లు తెల్లవార్లూ బీటు తిరిగే పోలీసులు పగ్గెటూరి అమాయక ప్రజలను పట్టి పాతికో పరకో కాజేసుటకే నిమగ్నులవుతున్నారు. కాని రౌడీ మూకలను అణచుటలో ఎటువంటి శ్రద్ధ తీసుకొనక పోవుటను కొత్తపేట ప్రజలు తీవ్రంగా అసహ్యించుకుంటున్నారు.

యువజన విద్యార్థులచే సంతకాల సేకరణ

యువజన విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యాన నవంబరు 17 న ఢిల్లీలో జరిగే నిరుద్యోగ వ్యతిరేక ప్రదర్శన సందర్భంలో సమర్పించే మెమోరాండంపై ఇప్పుడు సంతకాలు సేకరిస్తున్నారు.

గుంటూరు పట్టణంనుండి 25 వేల సంతకాలను సేకరించుటకు 10 మంది పట్టణ విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తలు పట్టణంలో వివిధవర్గాల ప్రజలచే సంతకాలు సేకరిస్తున్నారు. వీటితోపాటు నిధి కూడ వసూలు చేస్తున్నారు.

చేగు కృష్ణమూర్తి పొగాకు కంపెనీ కార్మిక వ్యతిరేక వైఖరి

చేగు కృష్ణమూర్తి పొగాకు కంపెనీ ఈ నెల ఒకటవ తేదీనుంచి మూసివేస్తున్నట్లు యజమానులు గతనెల 30 వ తేదీన నోటీసులు జారీచేశారు.

ఇందువలన కంపెనీలో పనిచేస్తున్న 19 మంది వుద్యోగులు నిరుద్యోగులయ్యారు.

నీళ్ళను సమయానికి అయిపుకు పైపే ఇందువలన మరో 12 వందల మంది కార్మికులు కూడా నిరుద్యోగానికి బలి అయి వుండేవారు.

టుబాకో ఎంప్లాయీస్ అసోసియేషన్, కంపెనీ మూసివేయటం నిజంకాదని గుమస్తాల యూనియన్‌లో సభ్యులుగావున్నందుకు యజమానుల పగ సాధింపు కార్యక్రమేనని గుమస్తా లందరికీ జీతాలు ఇవ్వవలసి వుంటుందని తెలియపరచి గుమస్తాలను పనులకు వెళ్ళమని ఆదేశించింది గుమస్తాలు పనులకు వెళుతున్నారు కాని - యజమానులు పనులు ఇవ్వడంలేదు.

ఈ విధంగా కార్మిక వ్యతిరేక వైఖరిని యజమానులు అవలంబించటం ఇదే ప్రథమం కాదు. జనవరిమాసంలోకూడ సరిగ్గ ఇదే రకంగా నోటీసులుఇచ్చి యూనియన్ అందో

ముంపువలన నష్టపడ్డవారికి సాయం

తెనాలి తా॥ కమ్యూనిస్టు సమితి డిమాండ్

తెనాలి, అక్టోబరు 27

ఇటీవల కురిసిన వర్షాల వలన తాలూకాలో అనేక గ్రామాల్లో ముంపుతో పంట, ఇళ్ళు ధ్వంసమైనవి. అందువలన తీవ్ర నష్టం సంభవించింది. కాన రెవిన్యూ అధికారులు వెంటనే కదిలి నష్టపడ్డవారికి సహాయం అందివ్వవలసినదిగా తెనాలి తాలూకా కమ్యూనిస్టు సమితి, శాఖా కార్యదర్శుల సంయుక్త సమావేశం కోరింది.

తెనాలి తాలూకా కమ్యూనిస్టు సమితి శాఖా కార్యదర్శుల సంయుక్త సమావేశం ఇటీవల శ్రీ భాసింఖాన్ అధ్యక్షతన జరిగింది.

తాలూకా సమితి కార్యదర్శి శ్రీ లోకం వెంకటేశ్వరరావు జిల్లా సమితి నిర్ణయాలు బంజరు సాగుదార్ల ఉద్యమంపై రిపోర్టు ఇచ్చారు.

ఈనెల 30వ తేదీన తహసిల్దారు కార్యాలయం ఎదుట సామూహిక సత్యాగ్రహం చేయాలని తీర్మానించారు.

చిలుపూరు, తుమ్మపూడి, పుంచలపూడి గ్రామాలనుండి ప్రవహిస్తున్న తుంగభద్ర మురుగు కాలవను వెంటనే మరమ్మతు చేయాలని మరో తీర్మానం చేశారు.

కొర్లపాడు నుండి శివలూరుకు తూర్పున ప్రవహిస్తూ, దావులూరు పంటచేలను ముంచి బుర్రిపాలెంవద్ద కంసే మురుగు వాగును రిపేరు చేయాలని, వివిధ మురుగు కాల్వలు త్రవ్వించాలని, రిపేరు చేయించాలని మరి కొన్ని తీర్మానాలు చేయబడినవి.

బందరు తాలూకాలో ముంపువలన నష్టం

సహాయ చర్యలకు కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

ఈ నెల 16 వ తేదీన సంభవించిన విపరీత వర్షంవలన బందరు తాలూకాలో పల్లపు ప్రాంతాలు వరదతో మునిగిపోయినవి. ముఖ్యంగా, గుండేలు, లజ్జబండ ప్రాంతాలు పూర్తిగా ముంపుకు గురైనవి. ఈ ప్రాంతాలను పరిశీలించి సహాయ కార్యక్రమాలు ప్రారంభించి విస్తృత పర్యాలని, బందరు తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం తీర్మానించింది.

బందరు తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం ఈ నెల 23 వ తేదీ జరిగింది.

బందరు తాలూకాలో అన్ సర్వే సముద్ర భూములు, ఉప్పు సందే బంజర్లు వేలాదిగా వున్నాయి. ఈ భూములు చాలాభాగం అన్యాక్రాంతంగానే వున్నాయి. కొన్ని భూములు భూస్వాములు ఆక్రమించి వున్నారు.

ఈ భూములలో పేదలు ఆక్రమించిన భూములకు వారికి పట్టాలివ్వాలి. భూస్వాములు ఆక్రమించిన భూములలో నుండి వారిని ఖాళీ చేయించి పేదలకు పంచాలి.

లీజుకు తీసుకున్న భూములలో లీజు ముగిసిన వాటికి లేదా ఇంకా లీజు ముగియకున్నా లీజును రద్దుచేసి పేదలకు ఆ భూములిచ్చి పంచాలని మరో తీర్మానంలో కోరాయి.

బంజరు భూముల పట్టాల కొరకు 27 నుండి తాలూకా ఆఫీసు ముందు మూడు దశాలు సత్యాగ్రహం చేయాలని నిర్ణయించారు.

తెనాలి, బాపట్ల తాలూకాల్లో లక్ష ఎకరాలు పైగా మునక

శ్రీ ప్రగడ కోటయ్య ప్రకటన

విజయవాడ, అక్టోబరు 27

ఈ నెల 15, 16, 17 తేదీల్లో పడిన అధిక వర్షాలవల్ల బాపట్ల తాలూకాలో నష్టం పరిస్థితుకు పరిమితంకాగా, రేపల్లె తాలూకాలో నీట మునిగిన ఒక లక్ష ఎకరాలకు రోడు, చెరువుపర్తి నుండి. అచ్యుతపురం వరకు గల అనేక గ్రామాలు యిప్పటికి 2, 3 అడుగులలోతు నీట మునిగి వున్నాయి. నేల యిప్పుడు నేల కూలాయి. దాదాపు లక్ష మంది ప్రజలు నిర్వాసితులయ్యారు. రోజు కూలితో బ్రతికే చేనేత కార్మిక, చేతివృత్తుల ప్రజలు, వ్యవసాయ కార్మికుల బ్రతుకు దుర్భరంగా తయారయింది.

ఈ కష్టసమయంలో ప్రభుత్వం మరుగు, వరద నీటి పారుదల కోసం వెంటనే శాశ్వత ఏర్పాట్లు చేయాలని మేనెలలో అందజేసిన లాంటి సహాయాన్ని యిప్పుడూ నష్టపడిన ప్రజలకు అందజేస్తూ, చేతివృత్తుల వారందరికీ తక్కువ రుణాలు మంజూరు చేయాలని విజ్ఞప్తిచేస్తూ శాసన సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య, క్రింది విధంగా తెలియజేస్తున్నారు.

వర్షాలు వాగు, వల్లపాడ, కొర్లిపర్రు, తుంగభద్ర, రాంపేడు వరవళ్ళు తొక్కుతూ ప్రవహించడంతో కొమ్మూరు కాలువ, నిజాంపట్నం కాల్వల మధ్యగల బాపట్ల తాలూకాలోని 60 శాతంఆయకట్టు, తెనాలి తాలూకాలో కొద్దిభాగం ముంపుకు గురైంది.

కొన్ని చోట్ల వరిపంటలు కూడా కనిపించటంలేదు. అల్పపీడనం వరిపంటలకు కన్నీళ్లు తెస్తున్నా. చిగురు పొట్టతో వున్న వరి పొట్టలు పగిలి, పంట రాలిపోయే ప్రమాద ముందంటున్నారు. ఒక్క కొమ్మూరు కాల్వక్రింద 2,60,000 ఎకరాల వరిపైరువుంది. మేనెల వరదవలన పొలాలు మీటలు వేయటం, అతర్వాత రెండుకరిలో పడిన అధిక వర్షాలవలన తుంగభద్రకు అడుగున్నర వరకు పెరిగిపోవటంతో ఎకరాకు రు. 5, 6 వందలు ఖర్చుపెట్టి చేసిన సేద్యం అంతా నేలపాలవుతున్నది.

ఈ విధంగా నష్టపడిన పొలాలు తెనాలి, బాపట్ల తాలూకాలో లక్షఎకరాలకుపైగా వుంటుంది.

నాలుగు వారాల్లో ద్రావిడ భాషలలో అధ్యయనం

తిరువనంతపురం, అక్టోబరు 27

ద్రవిడ భాషలు కేవలం నాలుగు వారాల్లో నేర్చుకొనే పద్ధతిని కేరళ విశ్వవిద్యాలయ భాషాధ్యయన శాఖ రూపొందించింది.

శబ్దాలు, వ్యాకరణం, విషయాలపై మన యోగించి ఈ పద్ధతి రూపొందించబడిందని పత్రికా ప్రకటన పేర్కొనబడింది. తెలుగు, కన్నడం, తమిళం, మళయాళం భాషలు నేర్పబడతాయి. దినపత్రికల భాష శిక్షణకు ఉపయోగింపబడుతుంది. అధ్యయనం పూర్తి అయినతరువాత పూర్తి వ్యాకరణం, విషయాలపై ఇవ్వబడతాయి.

ప్రస్తుతం ముగ్గురు అమెరికనులు, ఒక రష్యన్ ఒక డచ్ దేశీయుడు మళయాళం భాషను, 20 మంది యం. ఏ విద్యార్థులు తెలుగు భాషను నేర్చుకుంటున్నారని విశ్వవిద్యాలయం వెల్లడించింది. పరిశోధన ప్రోత్సాహకరంగా వున్నాయని కూడా తెలిపింది.

షాపూర్‌లో ఉద్రిక్తత

అహమ్మదాబాద్, అక్టోబరు 26

షాపూర్‌లో మూడు రోజులక్రితం కత్తిపోట్లకు గురైన వ్యక్తి మరణించడంతో షాపూర్‌లో నేడు ఉద్రిక్తత ఏర్పడింది.

ఆ వ్యక్తి నేడు ఆసుపత్రిలో మరణించాడు. షాపూర్‌లో నేడు దుకాణాలన్నిమూసివేయబడ్డాయి.

కర్ఫ్యూ ఉల్లంఘించినందుకు పోలీసులు 37 గురిని అరెస్టు చేశారు.

సభలు - సమావేశాలు

గుంటూరుజిల్లా తెనాలి తాలూకా వ్యవసాయ కార్మికసంఘ కార్యవర్గ సమావేశాలు అక్టోబరు 30 వ తేదీ సాయంత్రం 5 గంటలకు తెనాలి పార్టీఆఫీసులో జరుగుతుంది.

పత్రికలు

ఏనుగులకోడు పథకాన్ని వ్యతిరేకించడం తగదు

మహాశయా!

ఈ నెల 23 వ తేదీ విశాలాంధ్రలో శ్రీ వై. బాస్కరరావు "డెల్టాలో సమగ్ర ముంపు నివారణ పథకాల ఆవశ్యకత" అనే వ్యాసం వ్రాశారు.

ఈ వ్యాసం 3 వ కాలం రెండవపేరాలో "దిగువనుండి గుండేరును త్రవ్వి అభివృద్ధి చేయకుండా దిగువ ఏనుగుల కోడును ముందుగా త్రవ్వి గుండేరులో కలుపుటకు ప్రభుత్వం తీసుకొన్న చర్య వివాదకరం తెలిసియుండి ప్రభుత్వం తప్పు చేయడం మంచిదికాదు" అని వ్రాశారు.

ఈ వాక్యాలు అపార్థాన్ని కలుగజేస్తున్నాయి. గుండెరు ముంపునివారణ స్కీము వెంటనే తీసుకోమని కోరడం తప్పులేదు. కాని ఏనుగులకోడును త్రవ్వి గుండేరులో కలపడం నేరంగా చూపటం జరిగింది. ఏనుగుల కోడు ముంపునివారణ పథకానికి ఎస్టిమేట్లు తయారై పెండర్లు పిలిచిన తరుణంలో యిలాంటి వ్యాసాలు, ఆ పథకాన్ని అమలు జరగకుండా వాయిదా వేయించేందుకే తోడ్పడుతాయి.

ప్రస్తుతం వల్లూరు పాలెంవద్ద ఏనుగుల కోడు మురుగుబందరు కాలువలోనికి వంపబడుతోంది. ఈమురుగు బందరుకాలువగుండా ప్రవహించి మూడుమైళ్ళ దిగువన వత్తేలంక వద్ద బందరుకాలువనుండి గుండేరులోనికి పోతుంది. దీనికి బదులు వల్లూరుపాలెం నుండి బందరు కాలువ ప్రక్కగా కాలువ త్రవ్వి, వత్తేలంక వద్ద గుండేరులో కలపడం ఏనుగులకోడు మురుగు నివారణ పథకం యొక్క ఆశయం.

ఈ పథకంవల్ల గుండేరులోనికి నీరు పెట్టడం అనేది అదనపు వనరు నుండి కాదనేది వాస్తవం, బందరు కాలువలోనికి వెళ్ళి, మరల గుండేరుకి మళ్ళించి యివ్వడం అనులో వున్న వక్రత. వరవారి గుండేరులోనికి వంపడం ముంపు నివారణ పథకం ఆశయం.

బందరుకాల్వలో నీటిమట్టం ఎక్కువగా వున్నప్పుడు ఏనుగుల కోడునుండి కాలువలోనికి నీరు ప్రవహించుటలేదు. దానివల్ల మురుగు ఎగతట్టుచున్నది.

దానిని నివారించుటకే యీ పథకం. అంతేగాని గుండేరు లోనికి అదనపు మురుగు వంపబడుటలేదు. అందుచేత గుండేరు మురుగు చేరులో ఏనుగుల కోడు పథకాన్ని వ్యతిరేకించవద్దని మనవి చేస్తున్నాను.

ఇట్లు

మైనేని లక్ష్మణస్వామి

కంకిపాడు డ్రైనేజి కమ్యూనిస్టు సమితి

కార్యదర్శి

దీపావళికైనా జీతాలిస్తారా

మహాశయా!

ఏలూరు మున్సిపాల్టీలో గంపువాచ్యాయులకు నెలలుగా జీతాలు అలస్యంగా అందుతున్నవి. ఆగస్టు నెల జీతాలు సెప్టెంబరు 23 వ తేదీన ఇప్పుడుమాత్రం జరిగింది. గత నెలలో ప్రాథమికోపాధ్యాయులు చేసిన ఆందోళన ఫలితంగా సెప్టెంబరు నెలజీతాలు దసరా పండుగకు ముందు రోజున ఇవ్వారు. నేటివరకూ సెకండరీ స్కూళ్ళ ఉపాధ్యాయులకు జీతాలు అందక తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

మునిసిపాల్టీలో అర్థిక యిబ్బందివలన తమకు ఎప్పుడు జీతాలు అందుతాయో తెలియక ఉపాధ్యాయులు నానా యిబ్బందులు పాలవుచున్నారు. అసలు గుమాస్తాలు మాత్రం మొదటి తేదీలో వుప

బెంగాల్ ఐక్యసంఘటనను పటుతరం చేసేందుకు చర్యలు

శాంతి భద్రతలు, తదితర సమస్యలపై ఏకగ్రీవ నిర్ణయాలు

కలకత్తా అక్టోబరు. 26

ఐక్యసంఘటన ఐక్యమత్యాన్ని పటుతరం చేయడానికి, వివిధ పార్టీల మధ్య అపోహలను తొలగించడానికి వీలుగా బెంగాల్ ఐక్యసంఘటన నేడు 7 సూత్రాలను ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఈ ఏడు సూత్రాల అమలువల్ల బెంగాల్ రాజకీయ పరిస్థితి మారిపోగలదని గవర్నర్ సుధీన్ కుమార్ చెప్పారు.

ఎట్టకు బెంగాల్ పరిస్థితిపై బంగ్లా కాంగ్రెస్ ప్రవేశపెట్టిన తీర్మానాల పరిధంగా ఐక్యసంఘటనలో ఉత్పన్నమయిన సంక్షోభం పరిష్కారం అయిందని సుధీన్‌కుమార్ పత్రికలవారికి చెప్పారు.

తర్వాత అనంతరం ఐక్యసంఘటన ఏడు ఏకగ్రీవ తీర్మానాలు ఆమోదించినది.

బంగ్లా కాంగ్రెస్ తన మొదటి తీర్మానంలో రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య తలెత్తడం వల్ల ఆందోళనను వెల్లడించినది. ఘెరావోమూలాన పరిశ్రమలో తీవ్ర సంక్షోభం కలిగిందని తెలిపింది. ఈ స్థితి హర్షించదగ్గదిగా కారణమని తెలిపింది. ఐక్యసంఘటన ఐక్యమత్యాన్ని పటుతరం కావడానికి ప్రతి ఒక్కరూ హృదయపూర్వకంగా మానుకోవాలని దూషణలకు స్వస్తి చెప్పాలని అన్ని పార్టీల కార్యకర్తలకు విజ్ఞప్తిచేస్తూ తీర్మానించారు.

పార్టీల మధ్య సంఘర్షణలు లేకుండా చేయడానికి ఐక్య సంఘటన తయారు చేసిన పత్రాలు ఫలితాలని నిర్ణయించారు.

ముఖ్యమంత్రి అజయ్‌ముఖర్జీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఐక్యసంఘటన ఏకగ్రీవంగా ఆమోదించిన ఏడు తీర్మానాలు:-

1. పార్టీలమధ్యఘర్షణలకు సంబంధించి కొంతకాలం క్రితం ఐక్యసంఘటన ఆమోదించిన పత్రాన్ని వివిధపార్టీలకు, పట్టణాలు, గ్రామాలలోని వాటి కార్యకర్తలకు ఎంపిణీ చేయాలి.

2. ఐక్యసంఘటన ఐక్యతను పరిరక్షించుకొని, ఎటువంటి మొండుకొనేందుకుగాను హింసాయుత చర్యలను విరమించవలసిన మరియు ఒకపార్టీపై మరోపార్టీ నిందారోపణ పూర్వక ప్రచారానికి స్వస్తి చెప్పవలసిందిగాను విజ్ఞప్తి చేయాలి.

3. వంద కోతకు సంబంధించిన అదేశక సూత్రాలను తక్షణం రూపొందించాలి.

4. గని కార్మికుల సమస్యల పరిష్కారం ద్వారా బొగ్గుగనుల ప్రాంతాలలో సాధారణ [illegible] ప్రమాణాలు ఐక్య సంఘటన స్థాయిలో చర్చించాలి.

8. ఐక్యసంఘటన సమిష్టిగా బహిరంగ సభలు జరపాలి.

7. పార్టీల మధ్య జరిగిన ఘర్షణలలో చనిపోయిన వారు, సంభవించిన నష్టానికి సంబంధించి సవివరమైన లెక్కలను మంత్రి వర్గానికి సమర్పించాలి.

బంగ్లా కాంగ్రెసు తీర్మానంపై మూడు రోజులపాటు జరిగిన చర్చకు బంగ్లాకాంగ్రెసు ప్రధానకార్యదర్శి, రాష్ట్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి శ్రీ సుశీల్ కుమార్‌ధారా జవాబిస్తూ, తమ పార్టీ చేసిన ఆరోపణలు ఐక్య సంఘటనను, దాని ప్రయత్నాన్ని విచ్ఛిన్నం చేయాలన్న ఉద్దేశంతో కూడినవి కావన్నారు. మానవతంగాలు, ఘెరావో తదితర ఆరోపణలపై వాస్తవమేనా కాదో నిర్ధారణ చేయడానికి కూలంకషంగా దర్యాప్తు జరపాలని తాము కోరామన్నారు.

శ్రీయుతులు సుబోధ్ బెనర్జీ (సోషలిస్టు యూనిటీ సెంటర్), సుకుమార్ రాయ్ (కమ్యూనిస్టు) మహన్‌పాల్ (ఆర్. ఎస్.పి) డాక్టర్ భూపాల్ బోస్(ఎస్. ఎస్ పి). భక్తి భూషణ్ మండల్ (ఫార్వర్డ్‌బ్లాక్) దర్పల్లో పాల్గొన్నారు.

నవంబర్ 1 న 'తెలంగాణా బంద్'

ప్రజా సమితి పిలుపు

హైదరాబాదు, అక్టోబరు 26

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవానికి వ్యతిరేకంగా నవంబర్ ఒకటవ తేదీన తెలంగాణా ప్రాంతంలో బంద్ జరపాలని తెలంగాణా ప్రజా సమితి నేడు పిలుపు ఇచ్చింది.

బంద నగరాలలో వివిధ ప్రాంతాలనుంచి నాలుగు ప్రదర్శనలు జరుగుతాయని, పోలీసు కంట్రోలురూమ్ సమీపంలోని సర్దార్ పటేల్ విగ్రహంవద్ద నాలుగు ప్రదర్శనలు వచ్చి కలుస్తాయని సమితి తెలియ జేసింది.

బంద్‌కు సంబంధించిన కార్యక్రమానికి తుదిరూపం ఇవ్వడానికి వివిధ వర్గాల ప్రతినిధుల సమావేశానికి పిలుపు ఇచ్చింది.

బంద్‌లో పాల్గొనవలసిందిగా అన్ని ట్రేడ్ యూనియన్‌లకు అరుగుల ప్రత్యేక తెలంగాణా వాదులు విజ్ఞప్తిచేశారు. వీరిలో పార్లమెంటు సభ్యులు శ్రీ జి. వెంకటస్వామి కూడా వున్నారు.

శ్రీ మల్లికార్జున్ నిరశన 17 వ రోజుకు చేరిక

హైదరాబాద్, అక్టోబరు 26

ప్రత్యేక తెలంగాణా కోసం తెలంగాణా విద్యార్థుల కార్యాచరణ కమిటీ చైర్మన్ శ్రీ మల్లికార్జున్ చేస్తున్నదీక్ష నేడు 17వ రోజుకు చేరుకుంది. శ్రీ మల్లికార్జున్ ఇంతవరకూ 22 పౌండ్లు బరువు కోల్పోయారు. నేడు అనేకమంది విద్యార్థులు శ్రీ మల్లికార్జున్‌ను సందర్శించారు.

చండీఘర్ సమస్యపై యథా పరిస్థితి

న్యూఢిల్లీ, అక్టోబరు 27

చండీఘర్ కాంగ్రెస్ కమిటీకి చెందిన నలుగురు సభ్యులుగల ప్రతినిధివర్గం కేంద్ర పారిశ్రామికాభివృద్ధిశాఖమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్‌ను నిన్న కలుసుకొని చండీఘర్ విషయంలో యథాతథ పరిస్థితిని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

చండీఘర్ ప్రజలు ఈ విషయంలో యథాతథ పరిస్థితిని కొనసాగించాలని కోరుతున్నారని చెప్పారు.

చండీఘర్ ప్రజల కోర్కెలు ననుసరించి పట్టణ భవిష్యత్తును నిర్ణయించాలనికోరారు.

ఈ విషయంపై ఒక నిర్ణయం చేసే ముందు తమ అభిప్రాయాలను పరిశీలించడం జరుగుతుందని మంత్రి హామీ యిచ్చినట్లు తరువాత మరొక ప్రకటనలో తెలియజేశారు.

గాంధీజీపై కవితాగోష్ఠి

విజయవాడ ఇస్కస్ ఆధ్వర్యాన

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, అక్టోబరు 26

భారత సోవియట్ సాంస్కృతిక సంఘం విజయవాడశాఖ ఆధ్వర్యాన గాంధీజీ సేవ, ఆదర్శాలు అనే విషయంపై నేడు జరిగిన కవితాగోష్ఠికి శ్రీ వింజమూరి శివరామారావు అధ్యక్షత వహించారు.

విజయ ట్యూటోరియల్ కళాశాల ఆవరణలో జరిగిన ఈ సభలో సర్వశ్రీ దేవరకొండ బిన్నికృష్ణశర్మ, కొమ్మరాపూరి సత్యనారాయణ ఎన్. సి. హెచ్. కృష్ణమాచార్యులు, కృత్తివెంటి వెంకటబుచ్చారావులు, గాంధీజీపై తాము రచించిన పద్యాలను చదివి సభికులను ఆనంద పరిచారు. యువకవులు కె. పట్టాభిరావు రావులపాటి రవీంద్ర, విజయకుమార్, మూరపాటి శంకరరావులు కూడా ఈ గోష్ఠిలో పాల్గొని తమ రచనలు చదివారు. విద్యుత్ ఇస్కస్ అధ్యక్షులు శ్రీ బొమ్మం వీరరాఘవయ్య రచయితలను పరిచయంచేసి కవితాగోష్ఠి ఆశయాలను వివరించారు. విజయ ట్యూటోరియల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ చిరంజీవిరావు స్వాగతం చెప్పారు.

నేటి ఉదయం జరిగిన వ్యాసరచన వక్తృత్వపు పోటీలలో 104 మంది హైస్కూలు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో విజేతలైన విద్యార్థులకు ఈ నెల 30న జరిపే సభలో బహుమతి ప్రదానం చేస్తారని నిర్వాహకులు ప్రకటించారు.

తూర్పు జర్మనీతో గుయానా దౌత్యసంబంధాలు

బెర్లిన్, అక్టోబరు 26

తూర్పు జర్మనీతో దౌత్య సంబంధాలు నెలకొల్పుకుంటున్నట్లు గత శుక్రవారం గుయానా ప్రకటించింది

పశ్చిమ జర్మనీ బెదిరింపులను భారతదేశం పరిగణించి తూర్పు జర్మనీతో దౌత్య సంబంధాలు నెలకొల్పుకుంటున్నట్లు ప్రకటించిన మరో ఆఫ్రికా రాజ్యం గుయానా.

తూర్పు జర్మనీతో దౌత్యసంబంధాలు

బెర్లిన్, అక్టోబరు 26

తూర్పు జర్మనీతో దౌత్య సంబంధాలు నెలకొల్పుకుంటున్నట్లు గత శుక్రవారం గుయానా ప్రకటించింది

పశ్చిమ జర్మనీ బెదిరింపులను భారతదేశం పరిగణించి తూర్పు జర్మనీతో దౌత్య సంబంధాలు నెలకొల్పుకుంటున్నట్లు ప్రకటించిన మరో ఆఫ్రికా రాజ్యం గుయానా.

గ్రహాంతరయానపరిశోధనలో అంతర్జాతీయ సహకారం

అమెరికా సోమగాముల సూచన:

బొంబాయిలో చంద్ర పుత్రులకు సన్మానం

బొంబాయి, అక్టోబరు 26

"చంద్రలోకయాత్ర అంతరిక్ష పరిశోధనా కార్యక్రమానికి నాంది గీతం మాత్రమే. ఈ నవయుగంలో యితర గ్రహాలకు యాత్ర సాగించాలని మనం ఆశిస్తున్నాం. విస్తృతమైన, గాఢమైన అంతర్జాతీయ సహకారంద్వారా మాత్రమే ఇది సాధించబడుతుంది" అని తమకు జరిగిన సన్మానసభలో అమెరికా సోమగామిత్రయం నేడిక్కడ స్పష్టం చేసింది.

రోదసీ పరిశోధకులు తమ అనుభవాల్ని విజ్ఞానాన్ని జోడించి ప్రపంచంలోని యితర దేశాలకు వందలాది అమెరికా వాంఛిస్తున్నదని అన్నారు.

సోమగాములు నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, మైకేల్ కాలిన్స్, ఎడ్విన్ ఆల్డ్రిన్‌లకు బొంబాయి ప్రజలు ఘన స్వాగతం చెప్పారు.

ఈ రోజు సాయంత్రం ఆజాద్ మైదాన్‌లో బొంబాయి, మునిసిపల్ కార్పోరేషన్ చంద్ర విజేతలకు పౌరసన్మానం ఏర్పాటు చేసింది.

చంద్ర యాత్రం జయప్రదం కావాలని పోత్సహించి, అభినందించిన 74 దేశాలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

అపోలో 11 కమాండర్ ఆర్మ్‌స్ట్రాంగ్ సమాధానం చెబుతూ తాను కేప్ కెన్నెడీ బయలుదేరే ముందు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ సుహృద్భావ సందేశం అందుకోవడం ప్రత్యేకంగా తనకెంతో సంతోషంగావుందని అన్నారు.

రోదసీ కార్యక్రమానికి సంబంధించిన వివిధ అంశాలపై అమెరికాతో సహకరించవని చేసిన ప్రయత్నాలకు వాటి కృతజ్ఞతలు తెలియజేశారు.

చంద్రునిమీద దిగిన చంద్ర శకటం "ఈగిల్" నమూనాలా 23 అడుగుల ఒక ఆకారాన్ని తయారు చేశారు. చంద్ర పరికరాలు పరిశోధనలకై యెక్కువ కున్నాయి.

చంద్రుని పోలిన వేదికమీద యాత్రత్రయం, భూమిపోలిన వేదికమీద వారి భార్యలు, ఇతరులు కూర్చున్నారు.

మేయర్ స్వాగతం

యాత్రాత్రయానికి బొంబాయి మేయర్ జి. కె. జోషీ స్వాగతం చెప్పారు. వ్యోమగాముల పర్యటనవల్ల ఇరువు దేశాల మధ్య సంబంధాలు యింకా మెరుగుపడగలవని ఆయన అన్నారు.

వారి పర్యటనతో రోదసీ పరిశోధనలో భారతీయ శాస్త్రజ్ఞులను, పరిశోధకులను ప్రోత్సహించ గలదని అన్నారు.

మేయర్ స్వాగత వచనాలకు యాత్రత్రయం సమాధానం చెబుతూ బొంబాయి రావడం వల్ల తమకెంతో సంతోషం కలిగిందని అన్నారు.

సర్వమానవ సౌభ్రాతృత్వం ప్రబోధించిన అదువులో పెట్టడానికి ప్రవరమంగా తెలిపారు.

మహాత్ముని శతజయంతి సంకల్పంగా భారతదేశం వస్తుటంవల్ల ఎంతో సంతోషం కలిగిందని అన్నారు.

అంతకుముందు మేయర్ గుడవు చెక్కిన మాలలు వేశారు.

సన్మానసభకు ముఖ్యమంత్రి నాయక్ ప్రభృతులు హాజరయ్యారు.

'72 తరువాత రోదసీ వేదిక కార్యక్రమం

1972 నాటికి అంతరిక్షంలో అపోలో ప్రయోగ కార్యక్రమాలు పూర్తి అయిన వెంటనే అమెరికా రోదసీ వేదిక కార్యక్రమాన్ని చేపడుతుందని నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ నేటిసాయంత్రం ఏర్పాటు చేసుకుంటున్న పత్రికా విలేకర్ల గోష్ఠిలో తెలియజేశారు.

రోదసీ వేదికలు ఏర్పాటు చేయడానికి అనుసరిస్తున్న కృషిలో సోవియట్ సోయుజ్‌లు 6, 7, 8. ప్రయోగాలు ఒక భాగమని ఆర్మ్‌స్ట్రాంగ్ వివరించారు.

ఆర్మ్‌స్ట్రాంగ్‌తో పాటు ఆల్డ్రిన్, కాలిన్స్ పత్రికా విలేకర్ల గోష్ఠికి హాజరయ్యారు.

సోవియట్ సోయుజ్‌ల ప్రయోగ ఉద్దేశం ఏమిటని ప్రశ్నించగా, భూమిని పరిశీలించడానికి, ఉద్దేశించబడ్డాయో, లేక చంద్రుని మీదకు వెళ్ళడానికి సిద్ధపడుతుందా మో తాను జెప్పలేనని, కాని వారు రోదసీ వేదికనిర్మాణం చేయడానికి కృషి చేస్తున్నారని మాత్రం ఖచ్చితంగా చెప్పగలనని ఆర్మ్‌స్ట్రాంగ్ అన్నారు.

అమెరికా అంతరిక్ష ప్రయోగ అవకాశాలను పరిశీలించడం కొనసాగిస్తూనే వుంటుందని, 1980 ప్రాంతంలో అంగారక గ్రహం చేరుకోడానికి ప్రయత్నిస్తుందన్నారు.

అంతరిక్ష ప్రయోగాలకు తగిన వాహనాలను నిర్మించడం, చంద్రునిమీద, చంద్రుని పరిసర ప్రాంతాలలో దిగడం, పరిశ్రమలు రోదసీ వేదికలను నిర్మించడం మొదలైనవి అమెరికా అంతరిక్ష కార్యక్రమాల్లో వుంటాయన్నారు.

చంద్రునినుంచి తీసుకువచ్చిన శిలలో కొంత ప్రాణవాయువు వుందని, కాని ఉదకం లేదని ఒక ప్రశ్నకు కాలిన్స్ సమాధానమిచ్చారు.

బొంబాయిలో నేడు ట్రాఫిక్‌ను ఆదువులో పెట్టడానికి ప్రవరమంగా తెలిపారు.

కృష్ణాజిల్లాలో 5 లక్షల ఎకరాల పంట నీటమునక

16 వేల యిండ్లు నేలమట్టం; భారీవర్షాల ఫలితం

మచిలీపట్నం, అక్టోబరు 26

రాష్ట్రంలో ఇటీవల సంభవించిన వర్షాల మూలంగా ఒక్క కృష్ణాజిల్లాలోనే 5 లక్షల ఎకరాలలో పంట మునిగి పోయింది. 16 వేల ఇండ్లు పడిపోవడంగాని, నష్టం జరగడం గాని సంభవించింది. మృతుల సంఖ్య 7 వుంటుందని అధికారుల సమాచారం ద్వారా నేడు తెలిసింది.

కృష్ణాజిల్లాలోమొత్తం 7లక్షల ఎకరాలలో పంట వుంది. కొన్నిచోట్ల పంట పొలాలలో నాలుగు అడుగులు ఎత్తున నీరు నిలచి వుంది.

దివి తాలూకాలో 820 మిల్లిమీటర్ల వర్షం పడింది.

పంటతో పాటు అనేక పందల పశువులు. గొర్రెలు తడిసిపోయాయి.

దివి, బందరు తాలూకాలలో రోడ్డు రవాణా సౌకర్యాలు యింకా పునరుద్ధరించబడలేదు.

సహాయ కార్యక్రమాలు

సహాయ కార్యక్రమాలు సాగుతున్నాయి. కొన్నిచోట్ల ఆహారపదార్థాల పోట్లాలు అందజేస్తున్నారు. ఇండ్లు నిర్మించడానికి రొక్కం యిస్తున్నారు.

మచిలీపట్నం - పల్లపల్లిమధ్య గల ఒక రోడ్డుపై యింకా మూడు అడుగుల ఎత్తున నీరు పారుతున్నది. బస్సు ప్రయాణాలు నిల్చిపోయాయి. నిన్న మచిలీపట్నంలో భారీ వర్షాలు కురిశాయి.

సముద్ర తీరంలోని ప్రజల దుస్థితి

సముద్రతీరంలోని ప్రజలు పడవలు, వరద నిరోధక కట్టలమీద కాలం వెళ్ళబుచ్చుతున్నారు. పిల్లచోట్ల కాలువలకు, రోడ్లకు, తరకట్టలకు గండ్లు పడినాయి.

డిప్యూటీ కలెక్టర్ శ్రీ జె. శ్రీనివాసమూర్తి నాయకత్వాన అధికార అనధికార బృందాలు వరద బాధితులకు సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి

ఇతర జిల్లాలలో

ఇతర జిల్లాలలో గూడా వర్షాలమూలాన చాలా నష్టమేర్పడినట్లు తెలుస్తున్నది.

నెల్లూరుజిల్లాలో కొన్ని ప్రాంతాలు బాగా వర్షానికి గురి అయినాయి. గూడూరు, సూళ్ళూరుపేటలలో 500 గృహాలు నేలకూలాయి.

నెల్లూరుజిల్లాలో వరదదాధితులకు సత్వర సహాయంచేసే కార్యక్రమం రూపొందించడానికి నెల్లూరుజిల్లా కలెక్టర్ నిన్న ఆధికారి, అనధికార సహాయకేంద్రాలు ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

సత్వరమే సహాయకార్యక్రమాలు ప్రారంభించవలసిందిగా రెవిన్యూ, పి డబ్ల్యు డి. అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు వరదబాధితులకు ఆహారపదార్థాల పొట్లాలు అందజేశారు, గృహాలు కోల్పోయినవారికి ఆరువేల రూపాయలు వంచారు.

గృహాలు పోగొట్టుకొన్న ఒక్కొక్కరికిరూ. 50 రూపాయలకొద్దీన యివ్వడానికి కలెక్టర్ 20 వేల రూపాయలు మంజూరు చేశాడు.

తాలిపార్తల ప్రకారం మచిలీపట్నం విజయవాడ డివిజన్లలో మొత్తం 5 95 107 ఎకరాల పరిధిలో 12,28,357 ఎకరాల పైగా పంట కొద్దిగానో పూర్తిగానో మొత్తంపై ఎంతో కొంత దెబ్బతిన్నదని జిల్లా వ్యవసాయశాఖ అధికారి విశాలాంధ్రవిలేకరికి చెప్పారు. వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

ప్రాంతాల పేర్లు	మొత్తం పంట ఎకరాలలో	50 శాతంలోపు దెబ్బతిన్నది	50 శాతంపైగా దెబ్బతిన్నది	మొత్తంపై నష్టపోయినవి
మచిలీపట్నం వ్యవసాయ మండలం :				
బందరు	37451	36792	533	37325
బంటుమిల్లి	54000	6000	—	6000
గుడివాడ	122368	19800	7250	26050
మండవల్లి	46000	25000	—	25000
కైకలూరు	47510	10170	—	10170
మొవ్వ	68320	22500	—	22500
అవనిగడ్డ	67687	50000	—	50000
మొత్తం	444336	169262	7783	177045
విజయవాడ మండలం :				
గన్నవరం	67800	21500	500	22000
కంకిపాడు	45513	12209	—	12209
ఉయ్యూరు	36853	17103	—	17103
విజయవాడ మొత్తం	150171	50812	500	51312
రెండుమండలాలలో పరిధిలో మొత్తం	595107	220074	8283	228357

పైన పేర్కొన్న పరిధిలో మాత్రమేగాక ఈ క్రింది ఎంటలుకూడా దెబ్బతిన్నాయి.

అవనిగడ్డ ప్రాంతాలలో 250 ఎకరాల మిర్చి. 450 ఎకరాల వంగ పూర్తిగా దెబ్బతిన్నాయి

కంకిపాడుప్రాంతాలో 490 ఎకరాలలో పసుపు 150 ఎకరాలలో కూరగాయలు దెబ్బతిన్నాయి.

గన్నవరం, కంకిపాడు కంకిపర్రు నందిగామ ప్రాంతాలలో 3,371 ఎకరాలలోమిర్చి ఎంట నష్టపోయింది.

కంకిపర్రు, నందిగామ, మైలవరం ప్రాంతాలలో 8,080 ఎకరాలలో పొగాకు పంట నష్టపడింది.

సార్వత్రిక ప్రణాళికలో రాష్ట్రాల వాటా

న్యూఢిల్లీ, అక్టోబరు 26

నాల్గవ పంచవర్ష ప్రణాళికలో రాష్ట్రాల వాటాను ప్రథమంగా నిర్ణయించగల రు. 6066 కోట్లు గాక, యింకా ఎక్కువ కేటాయింపు టానికి ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రణాళికా సంఘం వివిధ రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపిన తర్వాత ఎంత పెంచాలింది నిర్ణయం జరుగుతుంది

ముసాయిదా పత్రంలో నిర్ణయించిన దాని కన్నా కేంద్రం నుండి రాష్ట్రాలకు రు 450 కోట్లను అధికంగా జరిపి చేయాలని జనవరి ఆర్థిక కమిషన్ నిర్ణయించింది. దీని దృష్ట్యా నాల్గవ పంచవర్ష ప్రణాళికలో రాష్ట్రాలకుగల వనరులను గూర్చి ప్రణాళికా సంఘం తిరిగి అంచనా వేయనున్నది.

సెప్టెంబరు మధ్యనుండి దీనికి సంబంధించి రాష్ట్ర అధికారులతో సంభాషణలు జరుగుతున్నాయి. ఇవి సంబంధం మొదటి వారంలో పూర్తి కాగలవు. నవంబరు మధ్య నుండి ప్రణాళికా సంఘం, రాష్ట్ర ముఖ్య మంత్రులతో తుది సంప్రదింపులు జరుపుతుంది. వివిధరాష్ట్రాలు తమ ప్రణాళికకు ఇచ్చిన తుది రూపునుగూర్చి ఈ సందర్భంలో చర్చించబడుతుంది.

1970 జనవరికి ప్రణాళికా తుదిరూపును జాతీయ అభివృద్ధిసంవత్సరానికి సమర్పించవచ్చని రించనున్నది.

మేనేజిమెంటుల శిక్షణా శిబిరం

రాష్ట్ర ఉప ముఖ్య మంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాదు, అక్టోబరు 27

ప్రభుత్వ, ప్రైవేటు మేనేజిమెంటుల వారికి ఉద్దేశించబడిన ఆయిదు రోజుల శిక్షణా శిబిరానికి రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి శ్రీ జె. వి. నర్సింగరావు నేడు యిక్కడ ప్రారంభోత్సవం గావించారు.

ఈ శిక్షణా శిబిరాన్ని రాష్ట్ర ప్రొడక్టివిటీ కౌన్సిల్ సహకారంతో ప్రదేశ్ ఇంజనీర్స్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేసింది.

ప్రభుత్వ శాఖలకు చెందిన జూనియర్ ఇంజనీర్లు చాలా మంది ఈ శిక్షణ పొందుతున్నారు.

నిర్వహణాధికారులు తమ విద్యా ప్రణాళికలో మేనేజ్‌మెంటు శిక్షణా పథకాన్ని చేర్చాలని సాంకేతిక, వృత్తి విద్యా ప్రణాళికలో యిది అతి ముఖ్యమని శ్రీ రావు తమ ప్రారంభోపన్యాసంలో పేర్కొన్నారు.

మేనేజ్‌మెంటులో ఇంజనీర్లు తర్ఫీదు పొందటం అవసరమనీ, ఇది లోపించినందు వల్లనే నిర్ణయించిన గడువుకు ప్రాజెక్టులు పూర్తికాలేదని ఆయన అన్నారు.

వియత్నాంనుండి సేనల విరమణకు అమెరికన్‌ల మొగ్గు

న్యూయార్క్, అక్టోబరు 27

వియత్నాంనుండి అమెరికా సేనలను తక్షణం, పాక్షికంగా ఉపసంహరించుకొనేందుకు అమెరికన్ ప్రజలలో మూడవ వంతు మందికిపైగా అనుకూలంగావున్నారు.

సైగ్రం పత్రిక తాజాసంచికలో ప్రచురించిన లేయిస్ హ్యారిస్ జాతీయ అభిప్రాయ సేకరణ ఫలితం ఈ విషయాన్ని తెలుపుతున్నది.

వియత్నాం యుద్ధంలో అమెరికా ప్రవేశం పట్ల అమెరికన్‌ల వైఖరిలో సమూలమైన మార్పు వచ్చినట్లు వెల్లడైంది.

"వారిలో 80 శాతం, నాయకత్వంలో 81 శాతం యుద్ధంతో పూర్తిగా అలసిపోయారు. ఆసియాలో కమ్యూనిస్టు దురాక్రమణను ప్రతిఘటించడానికి ఈ యుద్ధం అవసరమని రెండు సంవత్సరాల క్రితం 83 శాతం ప్రజలు అంగీకరించగా, నేడు వారిలో 55 శాతం, నాయకత్వంలో 49 శాతం మాత్రమే ఈ వివరణను అంగీకరిస్తున్నారు" అని తేలింది.

ప్రణాళికా సంఘం ఆశిస్తుంది.

ప్రణాళికా సంఘం కేంద్ర మంత్రులతో గూడ చర్చలు జరపనున్నది. దీనివలన కేంద్ర రంగానికి మొదట నిర్ణయించిన రు 7207 కోట్లకు కొన్ని మార్పులు జరగవచ్చని భావించబడుతున్నది. అయితే, ముసాయిదా పత్రంలో మాత్రం ఎలాటి పెద్ద మార్పులు ఉండబోవనితెలుస్తున్నది.

రాష్ట్ర ముఖ్య మంత్రులతో ప్రణాళికా సంఘం సంభాషణలు జరిపే పత్రములు విద్యుత్, వీటి నమూనాలను క్రమబద్ధం చేయవలసిన అవశ్యకతనుగూర్చి సంఘం హెచ్చరించనున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్త్ మరియు మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ

చిన్న టెండరు నోటీసు

No. 9330/ M D K - W S S/ 69 Date -—10—1969

పబ్లిక్ హెల్త్ మరియు మున్సిపల్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటులకు రిజిస్టరయిన కాంట్రాక్టర్లనుండి మరియు వేరు పొందిన సంస్థలనుండి సీలువేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు (పబ్లిక్ హెల్త్) వెస్ట్ సర్కిల్, 1-2-20 గాగన్ మహల్‌రోడ్, హైదరాబాద్-29. ఆంధ్రప్రదేశ్ వారికి. పని పేరుకు ఎదురుగా చూపబడిన తేదీన సాయంత్రము 3.00 గంటలవరకు (ఇండియన్ స్టాండర్డ్ టైము) జేసునట్లు కోరబడుచున్నవి టెండర్లు అదేరోజు సాయంత్రము 4.00 గంటలకు (ఇండియన్ స్టాండర్డ్‌టైము) తెరువబడును. టెండరుదారుల అధికారము పొందిన ఏజెంట్లు హాజరగుటకు అనుమతించబడుదురు.

క్రమ సంఖ్య	పని పేరు	కాంట్రాక్టు పద్ధతి	ఎర్నెస్టు మనీ మొత్తం	పని పూర్తి చేయవలసిన కాల పరిమితి	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు చెల్లింపులు కలుపుకుని	టెండరు డాక్యుమెంట్ల అమ్మకమునకు లభించు ప్రారంభ తేదీ	టెండరు డాక్యుమెంట్ల నమూనా కొరకు వాటి ఖరీదుతో దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేదీ	టెండరు తీసుకొనుటకు ఆఖరు తేదీ
1	2	3	4	5	6	7	8	9
1	మెదక్ వాటర్ సప్లయి స్కీమునకు హార్టీ నదిలో 500 అడుగుల లేక (152 మీటర్ల) బోరువు వుండే ఇన్‌ఫిల్ట్రేషన్ గాలరీని 15 అంగుళాల R. C. C. N P3 క్లాసు పెర్ఫొరేటెడ్ పైపులతో నిర్మించుట లోఎరి అంచులకు 8 అడుగులు లేక 2,426 మీటర్ల వ్యాసంగల రెండు ఇన్‌ఫిల్ట్రేషన్ బావుల నిర్మాణము.	యల్. యస్. (K-1)	రు. 4,025-00 (నాలుగువేల ఇరువది ఐదు రూపాయలు మాత్రం)		రు. 11-10	28-10-69	7-11-69	24-11-69

1. ప్లానులు, స్పెసిఫికేషన్స్‌తో ఉన్న టెండరు డాక్యుమెంట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ (పబ్లిక్ హెల్త్) వెస్ట్ సర్కిల్ 1-2-20 గాగన్‌మహల్‌రోడ్, హైదరాబాద్-29 (ఆం. ప్ర) వారి ఆఫీసునుండి పైన తెలియబరచిన తేదీవరకు ఆఫీసు పనిచేసే ఏ రోజైనా తీసుకొని వచ్చును
2. కాంట్రాక్టరు టెండరు పెట్టుకొనలేకపోయిన లేక డిపాజిటుమెంటుచే పోస్టుద్వారా చేసిన టెండరు డాక్యుమెంట్ల ఖరీదు తిరిగి ఇవ్వబడదు.
3. టెండరు డాక్యుమెంట్ల ఖరీదు ఏ ప్రభుత్వ ట్రెజరీలోగాని లేక స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లోను. దాని బ్రాంచీలోగాని ఈ క్రింది అకౌంట్ హెడ్‌కు జమకట్టాలి. "యు రెమిటెన్సెస్ - బి రెమిటెన్సెస్" బాకాకు టెండరు డాక్యుమెంట్ల ఖరీదు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పబ్లిక్ హెల్త్ డివిజన్, నిజామాబాద్ వారిపేర జమకట్టి ఆ చలానాను దరఖాస్తుకు జతపరచి పంపాలి.
4. ఎర్నెస్టుమనీ డిపాజిట్ ఈ క్రింది హెడ్‌కు జమకట్టాలి.

"టి డిపాజిట్స్ అండ్ అడ్వాన్సెస్ పార్ట్ - II డిపాజిట్స్ - వాట్ బేరింగ్ ఇంటరెస్ట్. రెవిన్యూ డిపాజిట్స్ - ఎర్నెస్టుమనీ డిపాజిట్" బాకాకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ డివిజన్ నిజామాబాద్ వారిపేర.

5. టెండరు డాక్యుమెంట్లు స్వయంగానే తీసుకోవాలి. ఇవి పోస్టుద్వారా తెచ్చుకోలేనట్లయితే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ డివిజన్, నిజామాబాద్ వారిపేర పైన తెలియబరచిన అయిదవ నెంబరులో చూపించిన హెడ్‌కు అనుగుణంగా రు. 3.00 (మూడు రూపాయలు మాత్రం) ప్రభుత్వ ట్రెజరీలోగాని లేక స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మరియు దాని బ్రాంచీలో జమకట్టిన చలానా దరఖాస్తునకు జతపరచి పంపాలి.

పి. రామయ్యనాయుడు
సూపరింటెండింగ్ ఇంజనీరు
(పబ్లిక్ హెల్త్) వెస్ట్ సర్కిల్, హైదరాబాద్.

కృష్ణలంకలో బాపూసంచా ప్రేలుడు

ఒకరికి ప్రమాదస్థితి

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, అక్టోబరు 26

విజయవాడ కృష్ణలంకలో టపాకాయలు కడుతుండగా పేలి నేడు ఇరువురు గాయపడ్డారు. వారిలో సత్యనారాయణ కొళ్ళపనే 23 సంవత్సరాల యువకుడికి చెయ్యి బాగా దెబ్బతింది మధ్యాహ్నం అనుమతితో చేస్తారు. ఇతడి పరిస్థితి ఆందోళనకరంగా వుంది రెండవ వ్యక్తి స్వల్పంగా గాయపడ్డాడనీ చికిత్స చేసి

లెబనాన్ - పాలస్తీనా కామాండోల వివాదం:

నాజర్ ప్రభృతుల పరిష్కారయత్నాలు

కైరో, అక్టోబరు 27

లెబనాన్, పాలస్తీనా విమోచనసంస్థ మధ్య ఏర్పడిన సంక్షోభం పరిష్కారానికి ప్రయత్నాలు చురుకుగా జరుగుతున్నవి. లెబనాన్ సైన్యం, పాలస్తీనా విమోచనదళాలమధ్య తాత్కాలిక పోరాట విరమణ త్వరలో అమలులోనికి రానున్నది. ఐక్యఅరబ్ రిపబ్లికి అధ్యక్షుడు గమాల్ నాజర్ మధ్యవర్తిత్వ కృషి కొనసాగుతున్నది.

ఇరువర్గాల మధ్య ఏర్పడిన సంక్షోభాన్ని పరిష్కరించేందుకు పాలస్తీనా విమోచన సంస్థతో చర్చలకుగాను ఒక ప్రతినిధివర్గాన్ని కైరో పంపడానికి లెబనాన్ అంగీకరించింది.

లెబనాన్ ప్రతినిధివర్గ నాయకునికి వివాద పరిష్కారానికి గాను పూర్తి అధికారంవుండాలని విమోచన సంస్థ కోరుతున్నదని, లెబనాన్ ప్రతినిధి వర్గానికి ఎవరు నాయకత్వం వహించాలన్నది. ఇంకా నిర్ణయం కాలేదని మధ్యప్రాచ్య వార్తా సంస్థ బీయుట్ నుండి తెలియచున్నది.

లెబనాన్‌లో విమోచన దళాలు కార్యకలాపాలకు స్వేచ్ఛనుండేటికుల శిబిరాలపై అంక్షలు తొలగింపు, లెబనాన్ సైన్యానికి, విమోచన దళాలకుమధ్య ఇటీవలఘర్షణలకు బాధ్యులైన వారిని శిక్షించడానికి లెబనాన్ అంగీకరించాలని విమోచన సంస్థ కోరుతున్నది.

మాజీప్రధాని ఆశాభావం

లెబనాన్ కల్లోలిత ప్రాంతంలో ప్రశాంతి పునరుద్ధరణకు సంప్రదింపులు జరుగుతున్నాయని. అవి చాలా త్వరలో సఫలీకృతంకాగలవని లెబనాన్ మాజీప్రధాని రషీద్ కరామి నేడు ఆశాభావం వ్యక్తంచేశారు.

పాలస్తీనా విమోచనదళాలకు, లెబనాన్ సైన్యానికి బదు రోజులపాటు తీవ్రఘర్షణ తప్పదని. ఎవరు ఉద్రేక వర్గకు పాల్పడినా అది దేశ వ్యాపితంగా అంతర్యుద్ధానికి దారి తీస్తుందని ఇరువర్గాలు భయపడుతున్నవి.

నాజర్ మధ్యవర్తిత్వ కృషి

లెబనాన్ సంక్షోభానికి మధ్యవర్తిత్వం నెరపడానికి ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ జరుపుతున్న కృషిలో భాగంగా ఆయన ప్రత్యేకదూత విన్న ఇక్కడ తోర్డాన్ రాజు హుస్సేన్‌ను కలుసుకొని నాజర్ సందేశాన్ని అందజేశారు.

ఆయనతో చర్చల తదుపరి. నాజర్‌కు ఇవ్వవలసిందిగా రాజు తన చేతికొక సందేశాన్ని యిచ్చారని శాంతిదూత సీర్జ ఎల్ ఖోలీ చెప్పారు.

తోర్డాన్ ప్రధాని బహజ్‌కతల్‌హౌనీ. తదుపరి పాలస్తీనా విమోచన సంస్థ ప్రతినిధి వర్గాన్ని కలుసుకొన్నారు. ఖోలీ ఇక్కడినుండి నాజర్ సందేశంతో డమాస్కస్ వెళ్ళారు.

తకజిపు, సిరియా, లిబియాల ప్రతిన

ఈక్షణ సిరియా, లిబియాలు నిన్న సంయుక్తంగా పాలస్తీనా విమోచన దళాలకు మద్దతును ప్రకటించాయి. ఏ అరబ్ రాజ్యమైనా విమోచన దళాలపై వ్యతిరేక చర్యకు పూనుకుంటే తాము సహించబోమని తెలిపాయి.

నాజర్ దూత లోపు. సిరియా అధ్యక్షుడు డాక్టర్ నూరొద్దీన్ అట్టాసీ. లిబియా హోం మంత్రి మౌస్సా విమోచన సంస్థ నాయకుడు యాసర్ అరాఫాత్‌ల సంయుక్త సమావేశం తమకు దమాస్కస్ రేడియో ఈ విషయాన్ని ప్రకటించింది.

ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా పాలస్తీనా విముక్తికి విమోచనదళాలు జరిపే పోరాటానికి ఎటువంటి విరామమూ లేకుండా అరబ్ రాజ్యాలు పూర్తి తోడ్పాటును ఇవ్వవలసిన అవసరాన్ని వారు అంగీకరించారు.

సిరియా విమర్శ

గత 24 గంటలలో సిరియా పట్టణభాగంలో లెబనాన్ వైమానికదళ విమానాలు కవ్వింపు చర్యలు జరపాయని సిరియా అధికార వార్తా సంస్థ నిన్న విమర్శించింది.

మూడు అరబ్ రాజ్యాలు కోరినప్పటికి, లెబనాన్ పరిస్థితిని చర్చించడానికి అరబ్‌లీగ్ అత్యవసర సమావేశం జరుగలేదని, లీగ్ ప్రతినిధి ఒకరు నిన్న కైరోలో చెప్పారు.

ఈ సంక్షోభాన్ని చర్చించడానికి లీగ్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తుందని అరబ్ లీగ్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఖాలెక్ హసౌనా చెప్పారు.

లీగ్ సమావేశం జరగాలని లెబనాన్, లిబియా, సూడాన్ దేశాలు సూచించాయి

అనుభవ వైద్యుల గుర్తింపు చట్టానికి వ్యతిరేకత

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, అక్టోబరు 27

అనుభవ వైద్యులను గుర్తించేందుకు కేంద్రంలో రూపొందిన చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఇక్కడ జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ 12 వ వైద్య మహాసభ తీర్మానించింది

ఈ చట్టాన్ని లేదంటే ఇండియన్ మెడికల్ కౌన్సిల్ చట్టాన్ని రద్దుచేయడమేనని ఈ చట్టాన్ని రెండవసారి జరిగితే ఇంత కాలం ప్రభుత్వానికి అన్ని వైద్య వసతులూను పూర్తి సహకారాన్ని ప్రకటిస్తున్న భారత వైద్య సంఘం ఇకపై తమ విధానాన్ని పునరాలోచించాల్సి వస్తుందనీ ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టడానికి నిరాకరించాలనుకుని తీర్మానం హెచ్చరికను ప్రకటించింది.

ప్రముఖ్య. ప్రైవేటు పాఠశాలల్లో బాల బాలికలకు ఆరోగ్య పరీక్షను విస్తృతంగా ప్రవేశపెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వైద్యకళాశాలల్లో అడ్మిషన్లు

రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలకు అనుబంధితమైన వైద్యకళాశాలల్లో విద్యార్థులను చేర్చుకునేందుకు ఒకేరకమైన పద్ధతిని రూపొందించాల్సిందనీ తెలియజేసిన ప్రాతినిధ్యపై సీట్లను మంజూరు చేయడంతో పాటు, అధునాతన వైద్యంలో పనిచేస్తున్న వారి కాలాను పిల్లలకు కూడా కొన్నిసీట్లు రిజర్వుచేయాలని సూచించారు.

డ్రగ్ కంట్రోలు చట్టం అమలుకు ప్రభుత్వానికి తమ పూర్తి సహకారాన్ని ప్రకటించారు. నార్కోటిక్, ఏంటిబయోటిక్ తదితర అత్యవసరమందుల సంపిజీకి ఏకీకృత విధానాన్ని ప్రవేశపెట్టాలని సూచించారు. ఈ మందులు అర్హత తగ్గిన వైద్యులను మూతపేతంచడానికి ఉండే ఏర్పాటు చేయాలన్నారు.

మందుల ఖరీదు తగ్గింపుకు విజ్ఞప్తి

దేశంలో తయారయ్యే మందుల ఉత్పత్తి ఖర్చును, అమ్మకపు ధరకు మధ్య తేడాను తగ్గించేందుకు తగు చర్యలు చేపట్టాలని ఆ విధంగా పేదలకు అందుబాటులోను మందుల పరిశ్రమలకు నష్టంలేని రీతిలోను ఏర్పాటు చేయాలన్నారు.

జీవితబీమా సంస్థ వారు వైద్య పరీక్షకు గాను ప్రస్తుతం నిర్ణయించిన రేట్లు చాలా తక్కువగా ఉన్నాయని వాటిని హెచ్చించాలని విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు.

నూతనాధ్యక్షుని ప్రసంగం

అంతకుముందు నూతన అధ్యక్షుడు డాక్టర్ ఎన్. సత్యనారాయణ తమ అధ్యక్షోపన్యాసంలో ఇండియన్ మెడికల్ కౌన్సిల్ సిఫారసుల మేరకు రాష్ట్రప్రభుత్వం తన క్రింద పనిచేస్తున్న వారందరికీ కేంద్ర ప్రభుత్వ వేతనాల స్కేళ్ళను అమలు జరపాలని కోరారు. రాష్ట్రంలో క్షయనివారణ కేంద్రములను మరిన్ని నెలకొల్పాలనీ, కుష్ఠు రోగులను వీధులలో నివ్వలవిడిగా తిరుగనివ్వరాదనీ ఈ మేరకు ఒక చట్టం చేయాలనీ డాక్టర్ ఎన్. సత్యనారాయణ సూచించారు.

ఆ తరువాత పలువురు డాక్టర్లు తమ పరిశోధన వ్యాసాలను చదివారు.



విజయవాడలో జరిగిన 12 వ ఆంధ్రప్రదేశ్ వైద్య మహాసభలో నూతన అధ్యక్షుడు డాక్టర్ ఎన్. సత్యనారాయణను పూలమాలాంకృతుని చేస్తున్న దృశ్యం

దారిద్ర్యనిర్మూలనకు కృషి : దేశప్రజలకు సరిహద్దుగాంధి ఉద్బోధ

అహమ్మదాబాద్, అక్టోబరు 27

భాషా, మత పరమైన కల్లోలాలను రెచ్చగొట్టి దేశాన్ని నాశనం చేయటానికి ప్రయత్నిస్తున్న స్వార్థపరులనుండి స్వతంత్ర భారతావనిని రక్షించుకోవలసిందిగా ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ప్రజలకు నిన్న విజ్ఞప్తి చేశారు. పేదరిక నిర్మూలనకు గట్టి కృషి చేయాలని అన్నారు.

"దేశం మీది. శత్రువులు మిమ్మల్ను వేరుపరచడానికి ప్రయత్నిస్తున్నారు. స్వార్థపరుల ప్రలోభానికి లొంగి మీలో మీరు కలహించుకుంటూ పుండకలుపుకోవద్దు అన్న విషయాన్ని మీరు యోచించాలి" అని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం సముపార్జించి 22 సంవత్సరాలైనప్పటికి దేశానికి శత్రువులైనవారు ప్రజలను అవమార్గం పట్టిస్తున్నారని చెప్పారు. ఫలితంగా ఆహారం, ఆర్థిక సహాయం కోసం ఇతర దేశాలను యాచించవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

"అవమానకరమైన ఇలాంటి పరిస్థితులలో కొనసాగటానికి మీరు యిష్టపడతారా అనే విషయాన్ని తీవ్రంగా ఆలోచించాలి" అన్నారు.

ఇక్కడికి 27 కిలోమీటర్ల దూరంలోవున్న కలోల్ పట్టణంలో జరిగిన బహిరంగసభలో నిన్న సాయంత్రం ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు. బహిరంగసభకు 15 వేల మంది హాజరయ్యారు.

వచ్చే వారంలో కొన్ని గ్రామాలను పట్టణాలను సందర్శించాలని ఆయన విశ్వాసం వ్యక్తంచేస్తున్నారు.

గత పది రోజుల నుండి ఆయన అహమ్మదాబాద్‌లో వుంటున్నారు. మొదటి సారిగా శ్రీ ఖాన్ నిన్న కాలనీ బయలుదేరి పై గ్రామానికి వెళ్ళారు. ఆయన వెంట గుజరాత్ గవర్నర్ శ్రీ శ్రీమన్నారాయణ వున్నారు.

దారి పొడవునా వేలాది ప్రజలు "బాద్షా ఖాన్‌కు జయహో" అంటూ నినాదాలు చేశారు. కొన్ని ప్రాంతాలలో ఆయన కాదుపై పుష్పాలను చల్లారు.

తాత్కాలిక కార్యక్రమం ప్రకారం బాద్షాఖాన్ నేడు పాలన్‌పూర్‌కు సందర్శిస్తారు. అక్టోబరు 27 న సర్దార్ పటేల్ స్వగ్రామమైన కరమ్‌సాద్‌ను సందర్శిస్తారు.

కలోల్ బహిరంగ సభలో ప్రసంగిస్తూ గుజరాత్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలను నేనింతకు క్రితం సందర్శించానని, అక్కడి ప్రజలు అహింసా సిద్ధాంతాలను పాటిస్తుందే వారన్నారు, కాని నేడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని ఆయన చెప్పారు.

మతకల్లోలాలను అరికట్టటానికి, దేశాభివృద్ధికి, ప్రసంగంలో భారత దేశానికి సమున్నత స్థానాన్ని సంపాదించుటకు మన మంతా కలసికట్టుగా పనిచేయాలని ఆయన చెప్పారు.

మత రహిత లౌకిక వ్యవస్థపట్ల విశ్వాసంగల వారిగా విద్యార్థులను రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమైనదని ఆయన అన్నారు.

పట్టణ ప్రైమరీ పాఠశాలల ఉపాధ్యాయులనుద్దేశించి ప్రసంగిస్తూ శ్రీ ఖాన్ పై విధంగా అన్నారు.

పాఠశాలల విద్యార్థులలో మత సామరస్యాన్ని కొనితాకటానికి హృదయపూర్వకంగా ప్రయత్నించగలమని ఉపాధ్యాయులు హామీ యిచ్చారు.

వివిధ సమస్యలను గురించి వారు గంటసేపు చర్చలు జరిపారు.

మహారాష్ట్ర కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం

బొంబాయి, అక్టోబరు 27

మహారాష్ట్ర మంత్రివర్గం సభ్యులుగా 10 మంది నేడు మంత్రులు ఇరువురు డిప్యూటీ మంత్రులు నేడు రాజభవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు.

రాష్ట్రగవర్నర్ శ్రీ పి. వి. చెరియన్ వారిచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ ఉత్సవానికి హాజరైన వారిలో ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్. మంత్రులు, మేయర్ శ్రీ జె. కె. జోషి, పరేక్ ఎస్. ఎం. పహలవాన్ వున్నారు.

ప్రమాణస్వీకారం చేసిన నూతన మంత్రులు శ్రీయుతులు బి. జె. ఖతల్, కె. పి. పాటిల్ డి. ఎస్. జగతాప్, ఎస్. బి. పాటిల్, ఎం. జె. అగర్వాల్, ఎస్. ఎ. సౌజంతె (పీరందకు డిప్యూటీ మంత్రుల స్థాయినుండి ప్రమోట్ అయినవారు). క్రొత్తవారు - ఇ. బి. సింధాల్‌కార్, శివాజీరావు జి. పాటిల్ ఎ. ఆర్. అంతులే, టి. డి. దేశ్‌ముఖ్.

డిప్యూటీ మంత్రులు : దత్తు ఎ. నాయక్ ఆర్. జె. ధ్యోతలి.

17 ఉద్యోగాలకు 500 మంది అభ్యర్థులు

విజయవాడలో ఇంటర్వ్యూ

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, అక్టోబరు 27

విజయవాడ రేంజిలో 17 సబ్‌ఇన్‌స్పెక్టర్ల ఉద్యోగాలకు నేడు ఇంటర్వ్యూ జరుపుతున్నారు. వాటిలో 3 రిజర్వుడు అభ్యర్థులకు కేటాయించబడ్డాయి. ఈ ఉద్యోగాలకు దాదాపు 500మంది అభ్యర్థులు దరఖాస్తుచేసి ఇంటర్వ్యూకు హాజరయ్యారు. వారిలో పోస్టుగ్రాడ్యుయేట్లు కొంద దున్నారని తెలియవచ్చింది. బందరురోడ్‌పై రైల్వే పోలీసు స్టేషన్‌లో ఈ ఇంటర్వ్యూను డి. ఐ. జి.తో సహా కొందరు ఉన్నతాధికారులు జరుపుతున్నారు.

దరఖాస్తులుపెట్టి ఇంటర్వ్యూకు వచ్చిన అభ్యర్థులు వారి తాలూకా వారు తదితరులు దాదాపు 1500 మంది నేటి ఉదయం నుండి ఆ కార్యాలయం ముందు గుమిగూడారు. ఇంటర్వ్యూకువెళ్ళాల్సిన అభ్యర్థులను క్యూలో నిల్చోపెట్టేందుకు పోలీసులు స్వల్పంగా లాఠీలతో గదమాయించాల్సి కూడా వచ్చింది.

పోలీసు ఉన్నతాధికారులు రావటంచేత విజయవాడలో సగం పోలీసు అధికారులు, పోలీసులు ఆ ప్రాంతంలో సహజాలు కొస్తున్నప్పటికీ ఈ ఇంటర్వ్యూ సందలనంవల్ల ట్రాఫిక్‌కు కొంతఅంతరాయంకూడా కల్గింది.

రోహతక్‌లో భూకంపం

రోహతక్, అక్టోబర్ 26

ఈ ఉదయం గం. 5.13 నిమిషాలకు రోహతక్ వద్ద కొద్దిగా భూమి ప్రకంపించింది.

ఢిల్లీకి దాయవ్యదిశగా అదనిలో 65 కిలోమీటర్ల దూరంలో భూమి ప్రకంపించిందని ఢిల్లీలోని భూప్రకంపన పరిశోధక యంత్రం రికార్డు చేసింది.

ఈ సంఘటనలో ఎలాంటి అస్తినష్టం జరగలేదు.

కొచ్చిన్ రేవుకు రు. 3½ కోట్లు

న్యూఢిల్లి అక్టోబరు 27 ఈ ప్రాజక్టు నిర్మాణానికి సహకరిస్తున్న జపాన్ సంస్థతో చర్చలు జరిపిన అనంతరం తీర్మ పెంచటం జరిగింది.

కొచ్చిన్‌లో రెండవ ఓడరేవు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రు. 37.5 కోట్లను నేడు మంజూరు చేసింది.

నైరోబీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిపిన వారిపై కాల్పులు జరపగా దుంచిన ఈ ప్రాజక్టుకు రు. 36 కోట్ల వ్యయం 7 నుండి వ్యయపడ్డ మవుతుందని చౌకత అంచనా వేశారు. కాని గాయపడ్డారు.

నవంబరు 1
(ఉదయం ఆటతో విడుదల)
మరాఠీ-గుజరాతీ భాషలలో వరసగా 500 ప్రదర్శనలు యిచ్చిన నాటకచరిత్రలో రికార్డు సృష్టించిన "బడేదాదా" అనే అపూర్వ నాటకానికి అద్భుత చిత్రీకరణ!
నందా
జితేంద్ర
జంపుకౌష్ణ
మెహమూద్ ఈ
అద్భుతనభినయించారు
బడేదాదా
ఈస్ట్‌మన్‌కలర్
నిర్మాత-దర్శకుడు. నరేంద్రసూరి
సంగీతం. రవి
శ్రీవెంకటరమణ లౌంటిజ్
గొప్పహిందీచిత్రం

దక్షిణ మధ్య రైల్వే

1969 నవంబరు 1 నుండి గుంటూరు - సత్తెనపల్లి, మరియు సామర్లకోట - కాకినాడ సెక్షన్లమధ్య బస్సు టైములలో మార్పులు ఈ క్రింద నీయబడినవి.

గుంటూరు - సత్తెనపల్లి సెక్షన్

నెం. 267/268 గుంటూరు - సత్తెనపల్లి పాసింజరు ఈ క్రింద తెలియపరచిన విధంగా మార్చబడినది.

267 పాసింజర్			268 పాసింజర్
క్రిందికి చదవాలి			పైకి చదవాలి
14.30	డిపాచర్	గుంటూరు	ఎరైవల్ 18.40
16.35	ఎరైవల్	సత్తెనపల్లి	డిపాచర్ 17.05

పై మార్పులకు అనుగుణంగా నెం. 267 గుంటూరు - మాచర్ల పాసింజరు గుంటూరులో గం॥ 17.55 నిం॥లకు బదులుగా గం॥ 17.50 నిం॥ లకు బయలుదేరును.

సామర్లకోట - కాకినాడ సెక్షన్

నెం. 423 సికదరాబాదు - కాకినాడ పాసింజరు కాకినాడరోడు పొడిగించబడినది. నెం. Rc 5 సామర్లకోట - కాకినాడ పాసింజరు ఈ క్రింద తెలియపరచిన విధంగా మార్చబడినది.

	423 పాసింజరు		Rc 5 పాసింజరు
	క్రిందికి చదువుకోవాలి.		
సామర్లకోట	ఎరైవల్	9.5	—
	డిపార్చర్	10.0	12.30
కాకినాడ	ఎరైవల్	10.45	13.15

నెం. 423 పాసింజరు కాకినాడవరకు పొడిగించబడిన దానికనుగుణంగా నెం. 425 సామర్లకోట - కాకినాడ పాసింజరు రద్దు చేయబడినది.

1.11.69 నుండి నెం 81 విజయవాడ - వాల్తేరు పాసింజరుకు మల్లవరం హాల్టును ఎత్తివేయబడినది.

పూర్తి వివరములతో ఉన్న టైములకొరకు అయా స్టేషన్ మాస్టర్లను సంప్రదించండి.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్,
సికింద్రాబాద్.

PUB. 233/69

నెల్లూరు మున్సిపల్ వర్కర్ల విజయం

నెల్లూరు, అక్టోబరు 26

వేతన సమస్యపై రెండు నెలల నుండి సమ్మె చేస్తున్న నెల్లూరు మున్సిపల్ యింజనీరింగ్ వర్కర్లు 60 మంది నిన్న సాయంత్రం కరువుభత్యంతో సహా వేతనాలనుపొంది ఘన విజయం సాధించారు.

ఈనెల 17, 21 తేదీలలో మున్సిపల్ ఆఫీసు ముందు రెండుసార్లు సత్యాగ్రహం చేసి 70 మంది అరెస్టు అయ్యారు.

వీరికి కడుపుభత్యం చెల్లించకూడదని తన ప్రతిష్ఠను సంబంధించిన సమస్యగా భావించి మున్సిపల్ చైర్మన్ శ్రీ ఆనం వెంకటరెడ్డి తీవ్రంగా ప్రయత్నించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ ఆర్డర్లను కూడా నిర్లక్ష్యం చేశారు. ఎన్ని ఎత్తుగడలు వేసినప్పటికీ కార్మిక వర్గం చేతుల్లో ఓటమి తప్పలేదు. మున్సిపల్ వర్కర్లపట్ల చైర్మన్ అవలంబిస్తున్న వైఖరిని నెల్లూరు ప్రజలు ఏవగించుకున్నారు.

మార్షల్‌లాను ఉపసంహరించాలి

అవామీలీగ్ డిమాండ్

కృష్ణనగర్, అక్టోబరు 26

పాకిస్తాన్‌లో తక్షణం మార్షల్‌లాను ఉపసంహరించి, వాక్ స్వాతంత్ర్యాన్ని పునరుద్ధరించాలని నేషనల్ అవామీ పార్టీ (రిక్విజిషన్ గ్రూపు) ఇటీవల వార్షిక సమావేశంలో డిమాండ్ చేసింది.

వయోజన ఓటింగ్ ప్రాతిపదికపై పాకిస్తాన్‌లో తక్షణం సార్వత్రిక ఎన్నికలు జరగాలని కోరుతూ ఈ సమావేశం తీర్మానించినట్లు "దైనిక్ పాకిస్తాన్" పత్రిక సమాచారం తెలుపుతున్నది.

తూర్పు పాకిస్తాన్‌కు పూర్తి స్వయంపాలన ప్రతిపత్తి వుండాలని. ప్రస్తుత పరిపాలనను ఫెడరల్ పార్లమెంటరీ వ్యవస్థతో పునరుద్ధరించాలని పునరుద్ఘాటించింది.

ఆంధ్ర యూనివర్శిటీ

బి. టెక్ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, అక్టోబరు 26

1969 జూలై లో జరిగిన ఆంధ్ర విశ్వవిద్యాలయ, బి. టెక్ IV పరీక్షల్లో కృతార్థులయిన వారి నెంబర్లు ఈ దిగువ యివ్వబడినాయి.

మొత్తం పరీక్షల్లో కృతార్థులు: 219 20 21 23 24 25 26 29 31 32 33 34 35 36 37 39 41 43 44 45 46 53 5 59 62 64 65 66 67 70 71 74 76 79 80 81 82 83 86 87 95

థియరీ

ఎకనామిక్స్. బిజినెస్ ఆర్గనైజేషన్ : 238 47 51 52 55 84 85.

మాథమాటిక్స్-VII : 47 51 52 55 85

థర్మోడైనమిక్స్ : 238 47 51 52 55 84 85

స్టోయిచియోమెట్రీ: 238 51 52 55 84.

యూనిట్ ఆపరేషన్ : 238 47 51 52 84 85.

యూనిట్ ఆపరేషన్ II : 238 55 84 85

ఫ్యూలాండ్ మెటలర్జీ : 238 47 51 52 55 84 85 96

కెమికల్ ఇండస్ట్రీస్ : 238 47 51 52 55.

ప్రాక్టికల్

యూనిట్ ఆపరేషన్-I : 238 47 51 52 55 84 85.

కెమికల్ ఇండస్ట్రీస్ : 238 47 51 52 55 84 85.

ఈ దిగువ నెంబర్లు పరిశీలించబడినాయి.

263.

దక్షిణ బొంబాయిలో 10 ఇంజనీరింగ్ వర్క్‌షాపులు దగ్ధం

బొంబాయి, అక్టోబరు 27

ఈ ఉదయం దక్షిణ బొంబాయిలోని పరిశ్రమ ఇంజనీరింగ్ వర్క్‌షాపులు దగ్ధమై పోయాయి.

భవనంలోని క్రింది అంతస్తులు గూడా మంటలు వ్యాపించాయి. ప్రథమంగా ఒక వర్క్‌షాపులో మంటలు ప్రారంభమయ్యాయి అగ్ని మాపకదళం వచ్చేలోగా మిగతా వర్క్‌షాపులకు మంటలు వ్యాపించాయి. ఒక అరగంటలో మంటలు అదుపులోకి వచ్చాయి. ఈ సందర్భంగా ఎవ్వరూ గాయపడలేదు.

వెంకటేశ్వర యూనివర్శిటీ

సంస్కృత ప్రవేశిక పరీక్షా ఫలితాలు

తిరుపతి, అక్టోబరు 27

1969 జూలైలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ విద్యాశాఖ వారు నిర్వహించిన సంస్కృత ప్రవేశిక పరీక్షలలో క్రిందివారు ఉత్తీర్ణులయినారు.

శిరోమణి, ప్రాంచి-4 (వ్యాకరణం) లో కె. ఉపాధ్యాయ (రిజి. నెం. 40), శిరోమణి, ప్రాంచి-5 (సాహిత్య), విద్వాన్ (తెలుగు)లో వై. రామమోహన్‌వర్మ (రిజి. నెం 41). శిరోమణి, ప్రాంచి-5 (సాహిత్య). ప్రాంచి 4 (వ్యాకరణం). విద్వాన్ (తెలుగు)లో ఎ. మణి (రిజి నెం. 43) ఉత్తీర్ణులయినారు. (వి. వి)



ఎక్కడ
లైఫ్‌బాయ్
వున్నదో అక్కడ
ఆరోగ్యము వున్నది

లైఫ్‌బాయ్ సబ్బులో ఆనందంగా స్నానం చేయండి! మీరు ఉల్లాసంగాను, పరిశుభ్రంగాను మరియు ఆరోగ్యంగాను, హాయిగాను వుంటారు. మీరు కలిగే అత్యంత ఉత్సాహం వల్ల లైఫ్‌బాయ్‌లో ఉత్తమమైన సబ్బులో ఉండవలసిన అన్ని సుగుణములే గాక ఇంకా ఎన్నియో వున్నవని మీరు తెలిసికొందురు...

లైఫ్‌బాయ్ మురికిలోగల క్రిములను కడిగివేస్తుంది.

లింటాస్-L 59.140 TL

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్ : వేమూరిపల్లి శ్రీకృష్ణ. ముద్రణ : స్వతంత్ర ఆంధ్రప్రింటర్స్. విజయవాడ-4